

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 157 | ది.23-8-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## అచ్యుతాపురం బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ

- విశాఖలోని మెడికవర్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన సీఎం చంద్రబాబు
- ధైర్యంగా ఉండాలని.. ప్రభుత్వం అన్ని చూసుకుంటుందని బాధితులకు సీఎం భరోసా
- ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం






**విశాఖపట్నం,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** తీవ్ర గాయాలైన వారికి రూ.50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఏమన్నారంటే.. నిన్న ఫార్మాసిటీలో జరిగింది ఒక దురదృష్టకరమైన సంఘటన. దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నా, బాధపడుతున్నా. ఈరోజు ఈ సంఘటన నాకు చాలా బాధేసింది. మనసును కూడా కలచివేసింది. ఈ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. గడిచిన ప్రభుత్వం వ్యవస్థలను సర్వనాశనం చేశారు. అవన్నీ బాగుచేసే కార్యక్రమంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధేస్తోంది. ఈ సంఘటన వల్ల 17 మంది చనిపోయారు. 36 మంది గాయపడ్డారు. వీరిలో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. 26 మందికి స్వల్ప గాయాలయ్యా యి. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నాను. ప్రమాదంలో గాయపడిన అందరినీ కలిసి వారితో మాట్లాడాను. వారితో ఒకటే చెప్పాను.. ధైర్యంగా ఉండాలని బాధితులకు భరోసా ఇచ్చాం. ఎన్నిరోజులైనా పర్వాలేదు ప్రభుత్వం అన్నీ చూసుకుంటు ందని చెప్పాం. వీరిలో ఒకరికి 57 శాతం కాలిన గాయాలయ్యాయి. అతనితో కూడా మాట్లాడాను చాలా ధైర్యంగా ఉన్నాడు. మరొకరికి 24 శాతం, ఇంకొకరికి 12 శాతం, మరొకరికి 10 శాతం కాలిన గాయాలయ్యాయి. ఒకరు ప్రమాదం జరిగిన షాక్ లో ఉన్నారు. ఆయన కూడా ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నారు. బాగానే ఉన్నారు. డాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం.. ఎట్టిపరిస్థితుల్లో వైద్యం విషయంలో రాజీపడొద్దని చెప్పాం. అన్నివిధాల మానిటరింగ్ చేస్తున్నాం. ఏదేమైనా ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. చనిపోయినవారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇస్తున్నాం. అదేవిధంగా తీవ్రంగా గాయపడినవారికి రూ.50 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ.25 లక్షలు ఇస్తున్నాం. ఏమాత్రం కూడా ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా అన్నివిధాల ఆదుకునే బాధ్యతను మేము తీసుకుంటాం. విశాఖపట్నం నాకు మనస్సుకు దగ్గరైన సిటీ. హుదూద్ సమయంలో మేం ఏవిధంగా చేశామో అందరూ చూశారు. ఇలాంటి సిటీ విషయంలో సేఫ్టీ మెజర్స్ అంతా ప్రక్షాళన చేయాలి. భవిష్యత్‌లో ఎలాంటి సంఘటన జరగకూడదని ఆలోచించే సమయంలో ఒక దురదృష్టకరమైన సంఘటన, బాధాకరమైన సంఘటన జరిగింది. దీన్ని ఇదే చివరిది కావాలని నేను కోరుకుంటున్నా. బాధితులను చూశాక, వారి ధైర్యం చూశాక వెంటనే కోలుకుంటారనే ఆశాభావం నాకు కలిగింది. మీడియా కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజలకు, కుటుంబసభ్యులకు అండగా ఉన్నామనే ధైర్యం కలిగించాలి. మళ్లీ వారిని మామూలు వ్యక్తులుగా తయారు చేయాలి. మేనేజ్‌మెంట్‌లో ఏమైనా అవకతవకలు జరిగి ఉంటే వారిపై చర్యలు తీసుకుంటాం.

## హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

- కేంద్రం వైఖరిని నిరసిస్తూ దేశంలోని ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ ఆందోళనలు
- హైదరాబాద్‌లో ధర్నాలో పాల్గొని ప్లకార్డ్ ప్రదర్శించిన ముఖ్యమంత్రి
- 16 మంది ప్రధానుల కంటే మోదీ రెండింతలు అప్పులు చేశారని విమర్శ




**హైదరాబాద్,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీకి వ్యతిరేకంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ అధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకొని కొందరికి మాత్రమే లబ్ధి చేకూరేలా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా అదానీకి లబ్ధి చేకూరుస్తున్నారని, దీనిని నిరసిస్తూ దేశంలోని అన్ని ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం నాడు ఆందళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారన్నారు. భారత్‌కు రూ.183 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, ఇందులో 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే ప్రస్తుత ప్రధాని మోదీ రెండింతలు అప్పుచేశారని విమర్శించారు. తన పరివారాన్ని కాపాడుకోవడానికే ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని మోదీ, అమిత్ షా, అదానీ, అంబానీ చెరబట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ మెగా కుంభకోణంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సెబీ చైర్ పర్సన్ అక్రమాల పైనా జేపీసీ వేయాలన్నారు. ఇప్పుడు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఉందన్నారు. కాగా, ఈ ఆందోళనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి సత్యం విజయం సాధిస్తుందని ప్లకార్డును ప్రదర్శించారు.

**అదానీ ఆస్తులపై ఈడీకి ఫిర్యాదు..** సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ధర్నా అనంతరం అదానీ ఆస్తుల వ్యవహారంపై ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదానీ కుంభకోణంపై విచారణ జరపాలని వినతిపత్రం ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు

- దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ
- పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవం
- గ్రామ ప్రత్యేకతలకు బ్రాండ్ రావాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం
- సోషల్ ఆడిట్ పకడ్బందీగా చేపడతాము
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్




**విజయవాడ, ఆగష్టు 22 (వార్తాప్రభ) :** 'ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం. దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నామని ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేయనున్నారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన దేశంలో ఎన్నడూ లేనట్లుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చిచేందుకు మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ గురువారం మంగళగిరిలోని ఆయన ప్రైవేట్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "దేశంలోనే పంచాయతీ వ్యవస్థను మొదలు పెట్టిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి మూడు దశాబ్దాలు దాటింది. రెండో తరం సంస్కరణలతో పంచాయతీల నలుదిశల విప్లవం మన రాష్ట్రం నుంచే ఇప్పుడు మొదలుపెడుతున్నాం. గత మూడు దశాబ్దాలుగా పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇస్తూ వచ్చారు. ఇప్పుడు మనం తీసుకొస్తున్న పంచాయతీ సంస్కరణల్లో భాగంగా మైనర్ పంచాయతీలకు రూ.10 వేలు, మేజర్ పంచాయతీలకు రూ.25 వేలు నిధులను పెంచి పంచాయతీలకు అండగా ఉంటామని భరోసాను ఇచ్చాం.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ హీరో చిరంజీవి, ఆనం కుటుంబం



**తిరుమల,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని ప్రముఖ హీరో చిరంజీవి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా కలిసి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఆలయ లాంచనాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కొండ్రెడ్డి రితేష్ కుమార్ రెడ్డి,ఆనం కైవల్యా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలకు నెలరోజుల్లో సింగిల్ విండో విధానంలో అనుమతులు

- నారెడ్కో సెంట్రల్ జోన్ ఆత్మీయ సమావేశంలో మంత్రి పొంగూరు నారాయణ
- ఇతర రాష్ట్రాలలో అమలులో ఉన్న నిబంధనలపై పూర్తి స్థాయి అధ్యయనం
- డిడిఆర్ బాండ్ల అవకతవకల కట్టడికి రిజిస్ట్రేషన్లు, పురపాలక శాఖ అనుసంధానం



**విజయవాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** భవన నిర్మాణాలకు అవసరమైన అనుమతులను ఏకగవాక్ష విధానంలో ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెలరోజుల్లోగా సింగిల్ డెస్క్ విధానం అమల్లోకి తెస్తామన్నారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి అవసరమైతే చట్టాల్లో మార్పులు చేస్తామని చెప్పారు. జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నారెడ్కో) సెంట్రల్ జోన్ నేతృత్వంలో విజయవాడ వేదికగా రియల్టర్లు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ అనుమతుల నిబంధనలను సరళతరం చేస్తామని, భవన నిర్మాతలు నిబంధనలు ఉల్లంఘించకుండా ప్రభుత్వంతో సహకరించాలని కోరారు. పట్టణ ప్రణాళికా విభాగం ద్వారా దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న లే అవుట్స్, భవన నిర్మాణ అనుమతులపై అధ్యయనం చేయనున్నామన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా నాశనం అయిపోయిందన్నారు. ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందాలంటే రియల్ ఎస్టేట్ రంగం ముఖ్య భూమిక పోషిస్తుందని, రియల్ ఎస్టేట్ పరిశ్రమకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం తనతో ఎన్నోసార్లు చెప్పారన్నారు. రానున్న మూడేళ్లలో అమరావతి రాజధానిని పూర్తి చేస్తామన్నారు. టీడీఆర్ బాండ్లలో అవకతవకలు అరికట్టేందుకు, రిజిస్ట్రేషన్ శాఖను పురపాలక శాఖతో అనుసంధానం చేస్తామన్నారు. రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన ధరలకు గృహాలను అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రియల్ ఎస్టేట్ రంగం పుంజుకునేలా రాష్ట్ర ప్రభుత్వం పలు విధాన సంస్కరణలు చేపడుతుందన్నారు. పారదర్శకతతో విధానాలు అమలు చేస్తూనే ప్రభుత్వపరమైన ప్రక్రియలను సులభతరం చేయటం తమ ధ్యేయమన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగానికి తమ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రియల్ పరిశ్రమపై అధారపడి వేలాది అనుబంధ రంగాలు మనుగడ సాగిస్తున్నాయన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణలో రియల్ ఎస్టేట్ రంగం పాత్ర అత్యంత కీలకమైందని, గత పాలకులు దీనిని విస్మరించారన్నారు. జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నెరెడ్కో) రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కుంటున్న సవాళ్లను పరిష్కరించుకుని, అవకాశాలను అందిపుచ్చుకోవటంలో నారెడ్కో, రాష్ట్ర ప్రభుత్వం మధ్య సహకారం అవసరమన్నారు. ప్రభుత్వ పట్టణాభివృద్ధి ప్రాజెక్టులలో నారెడ్కో సభ్యులకు క్రియాశీల భాగస్వామ్యం కల్పించాలన్నారు. నారెడ్కో సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ మాట్లాడుతూ సంపన్నమైన, సుస్థిరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రభుత్వం, నారెడ్కోల భాగస్వామ్యం విశ్వాసం అవసరమన్నారు. భూసేకరణ, నిబంధనలు, వనరుల సేకరణ వంటి అంశాలలో రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## ఈ ఏడాది 7 లక్షల ఇళ్ళు నిర్మించాలన్నది ప్రభుత్వలక్ష్యం

- రానున్న వంద రోజుల్లో 1.55 లక్షల ఇళ్ళు నిర్మించేందుకు చర్యలు
- 2029 నాటికీ ఇళ్లులేని ప్రతి పేదవానికి పక్కాగృహం నిర్మిస్తాం
- కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి







**మైలవరం/ఇబ్రహీంపట్నం,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ఈ ఏడాది ఏడు లక్షల ఇళ్లను నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళ్తుందని,కాలనీలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు.ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాజుల పేట లేఅవుట్, ఈలప్రోలు వద్ద నిర్మిస్తున్న పక్కా గృహాలు లేఅవుట్, జి.కొండూరు లేఅవుట్ మైలవరం మండలం పురాగుట్ట లేఅవుట్ లను గురువారం మంత్రి కొలుసు పార్థ సారథి స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ జైన్ లతో కలిసి పరిశీలించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ పేదలకు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం బాధ్యత రాహిత్యం కారణంగా సుమారు 4 వేల 500 కోట్ల రూపాయల నిధులు ఇతర అవసరాల కు వినియోగించడం జరిగిందన్నారు. పేదవాని సొంతింటి కల కలగానే మిగిలిపో యిందని పేర్కొన్నారు.2016 నుండి ఇప్పటివరకు పేదలకు 21 లక్షల గృహాలను మంజూరు చేయడం జరిగిం దనీ,పేదవానికి సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై పథకం ద్వారా పక్కా గృహాల ను మంజూరు చేయడం జరిగిందన్నా రు.గృహాలను నిర్మించుకోవడంలో లబ్ధిదారులుకు పూర్తి సహాయ సహకారాలు అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిన కారణంగా కేవలం 6.8 లక్షల ఇళ్ళను మాత్రమే నిర్మాణాలను పూర్తి చేయడం జరిగింద న్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణా లను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కాలనీల ద్వారా నిర్మిస్తున్న గృహాలను 2025 నాటికీ పూర్తి చేయాలన్నా సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. పేదలకు అవసరమైన సహాయ సహకారం అందించి నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలిచ్చామని మంత్రి పార్థసారథి వెల్లడించారు. పట్టణ ప్రాంతాలలో అమృత్ నిధులు, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ, జలజీవన్ మిషన్ నిధుల ద్వారా మౌలిక వసతుల ను కల్పించనున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకతతో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటుందని ఇళ్లులేని అర్హులైన సుమారు 11 లక్షల మంది పేదలకు ఇళ్లను నిర్మించేందుకు కృషి చేస్తున్నామ న్నారు.ప్రస్తుతం పేదలకు మంజూరు చేసిన గృహాలను రానున్న మార్చి నాటికీ పూర్తి చేయకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉండదని,దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతి కాలనీ ని క్షేత్రస్థాయిలో సందర్శించి గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.తాపీ మేస్త్రీలు మాటలకు లోనై అనవసరపు ఖర్చులను తగ్గించుకొని ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఇబ్రహీంపట్నం,ఈలప్రోలు కాలనీలలో ఇళ్ల నిర్మాణంలో బేస్మెంట్ ని నింపుకునేందుకు స్థానిక శాసనసభ్యు లు సహకారంతో విటిపిఎస్ ఫ్లైయాష్ ను లబ్ధిదారులకు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.కాలనీలలో రోడ్ల పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చి సిమెంట్ రోడ్లు నిర్మాణానికి నిధు లు మంజూరు చేసేలా కృషి చేయనున్న ట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

**కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తాం-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం గాజులపేటలో 33 ఎకరాలలో 1406 గృహాలను మంజూరు చేయడం జరిగిం దన్నారు.ఈలప్రోలు సమీపంలో 12.97 ఎకరాలలో 709 గృహాలు,జి కొండూరు సమీపంలో 12.42 ఎకరాలలో 360 గృహాలు మైలవరం సమీపంలోని పురాగుట్ట వద్ద 33.85 ఎకరాలలో 1147 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.మంజూరైన గృహాల లో ఒక వంతు మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన గృహాల నిర్మాణం చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నా కాలనీ గృహ నిర్మాణ పరిశీలనలో మంత్రి వెంట గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ జైన్, చీఫ్ ఇంజినీర్ జీవి ప్రసాద్, జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రజిని కుమారి,డీఈ శ్రీనివాసరా వు, ఏఈ సిహెచ్ నాగరాజు, కొండపల్లి మున్సిపల్ కమీషనర్ రమ్య కీర్తన, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, స్థానిక నాయకులు జంపాల సీతారామయ్య, రామినేని రాజా, చెన్నుబోయిన చిట్టిబాబు,సిహెచ్ శ్రీనివాసరావు, డి. విజయలక్ష్మి,అక్కల గాంధీ,లంక లితీష్ స్థానిక మహా కూటమి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**23-8-2024 శుక్రవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : చవితి 10.39 వరకు

నక్షత్రం : రేవతి 7.54 వరకు

వర్జ్యం : 3.27 నుండి 5.02 వరకు

దుర్ముహూర్తం : 08.21 నుండి 09.11 వరకు

రాహుకాలం : 10.44 నుండి 12.19 వరకు

మంచి సమయం : 5.43 నుండి 7.10 వరకు

సూర్యోదయం : 5.49కి

సూర్యాస్తమయం : 6.23కి


వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు : 9347993188, 9666568661

● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. కోపంగా ఉన్న మీ జీవిత భాగస్వామిని శాంతింపజేయడానికి మీ వంతు ప్రయత్నం చేయాలి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు వ్యాపారానికి సంబంధించి ప్రయాణం చేయాల్సి రావొచ్చు. ఇది మీకు లాభదాయకంగా ఉంటుంది. స్నేహితుల సహాయంతో, పెండింగ్‌లో ఉన్న కొన్ని డీల్‌లను ఈరోజు ఖరారు చేయొచ్చు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ జీవితంలో సంతోషకరంగా ఉంటుంది. మీ కుటుంబంలో ఏదైనా గొడవలు జరిగినా అది ఈరోజుతో ముగిసిపోవడంతో మీ కుటుంబ ఐక్యత పెరుగుతుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు రోజువారీ అవసరాలను తీర్చడానికి కొంత డబ్బు ఖర్చు చేస్తారు. అయితే మీరు చాలా విషయాలపై శ్రద్ధ వహించాలి. మీ ఆదాయం, ఖర్చుల మధ్య బ్యాలెన్స్ కాపాడుకోవాలి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉంది. కాబట్టి బయటి ఆహారాన్ని తినకుండా జాగ్రత్త వహించాలి. ఈరోజు మీ కుటుంబంలో కొంత అసమ్మతి ఉండొచ్చు. మీ మాటలను అదుపులో ఉంచుకుంటే, ఈ విషయం ప్రేమతో సమస్యలన్నీ పరిష్కరించబడతాయి.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని శుభవార్తలు వింటారు. దీని వల్ల మీలో శక్తి పెరుగుతుంది. ఈరోజు మీ బంధువుల నుంచి గౌరవం పొందొచ్చు. ఈరోజు ప్రభుత్వ ఉద్యోగాలలో పని చేసే వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరగొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు కొత్త ఒప్పందాలను పొందుతారు. ఇది మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది. మరోవైపు మీ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతారు. మీ రోజువారీ అవసరాలను తీర్చడానికి కొంత డబ్బు ఖర్చు చేస్తారు.

**వృశ్చిక రాశి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు శత్రువుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. అయితే వారు మీకు ఎలాంటి హాని చేయలేరు. ఎందుకంటే అదృష్టం మీకు పూర్తిగా మద్దతు ఇస్తుంది. ఉద్యోగులకు ఈరోజు పనిభారం పెరగొచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పెద్దలు చెప్పిన సలహాలు, సూచనలు పాటించాలి. ఇలా చేయడం వల్ల మీరు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారు. విద్యార్థులు ఏదైనా కోర్సులో చేరాలనుకుంటే ఈరోజు సమయం అనుకూలంగా ఉంటుంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తున్న వారికి కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈరోజు మీ కీర్తి ప్రతిచోటా సామాజిక రంగంలో కూడా వ్యాపిస్తుంది. ఈరోజు మీ పనులన్నీ పూర్తవుతాయి. కాబట్టి మీరు ఇష్టపడే పనులను మాత్రమే చేయాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని పనుల గురించి నిరుత్సాహపడతారు. అయితే మీరు కష్టానికి తగిన ఫలితాలను పొందుతారు. ఈరోజు, మీ తండ్రి సలహాతో, మీ పిల్లల వివాహానికి వచ్చే అడ్డంకులను తొలగిస్తారు. ఈ కారణంగా కుటుంబ సభ్యులందరూ సంతోషంగా ఉంటారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు తమ శత్రువుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వారు మీకు హాని కలిగించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తారు. కాబట్టి చాలా అప్రమత్తంగా ఉండాలి. విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించేందుకు మరింత కృషి చేయాలి.


CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) | INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు
స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి
& రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥జి.రాంబాబు సెల్ 9912288666 9010033294
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు, పొలాలు
అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించండి
మీ జీవిత భద్రత కోసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యుమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G, M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


## తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు

**తెలంగాణ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** తెలంగాణలో మరో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని, గాలులు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశముందని తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.


**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ


## కట్లపల్లిలో పాల బోనస్ పంపిణీ



**పెడన,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు క్లస్టర్ పరిధిలోని పెడన మండలం కట్లపల్లి సంఘం నందు 2023-24 సంవత్సర సొసైటీ బోనస్ పంపిణీ గురువారం జరిగింది రూ. 1,11,060 మొత్తమును 94 మంది పాల ఉత్పత్తి దారులకు బోనస్ను కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు అర్జా వెంకట నగేష్ అందించారు. మొదటి బహుమతిగా ముక్కు వెంకయ్య బోనస్ పైకము 13,957 రూపాయలు స్టాండ్ ఫ్యాన్ బహుమతిగా ఇవ్వటమైనది ద్వితీయ బహుమతిగా ముక్కు హనుమంతరావు రూ. 6,800 బోనస్ పైకముతో పాటుగా టేబుల్ ఫ్యాన్ ఇవ్వటమైనది. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘ అధ్యక్షులు ముక్కు వీర వెంకటేశ్వరరావు సూపర్ వైజర్ బసవ రాజ కుమార్ వేతన కార్యదర్శి రాము టెస్టర్ గణేష్ మరియు పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు...

## శ్రీ కృష్ణ జన్మాష్టమి ఆహ్వాన పత్రికలను & కరపత్రికను ఆవిష్కరించిన ఏం.ఎల్. ఏ.



**విజయవాడ, ఆగష్టు 22 (వార్తాప్రభ) :** త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక, విజయవాడ శాఖ వారి ఆధ్వర్యంలో 26-09-2024 సోమవారం నుండి జరుగా బోయే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రం ను శాసనసభ్యులు బొండా ఉమా మహేశ్వర రావు విజయవాడలోనీ తన కార్యాలయం లో ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంతం సభ్యులు ఎంఎల్ఏ ని ఈ సందర్భంగా శాలువా తో సత్కరించి, మన పండుగలు గ్రంథము ను అందించి ఆహ్వానించారు. ఏం.ఎల్. ఏ. మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను ఆవిష్కరిచంటం సంతోషంగా ఉందని, శ్రీకృష్ణ పరమాత్మ తెలిపిన గీత సమస్త మానవాళికి మార్గ దర్శనం అని అటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమానికి తప్పక హాజరు అవుతానని తెలిపారు. 26-08-2024 నుండి 31-08-2024 వరకు పూజ కార్యక్రమాలు జ్ఞాన సత్సంగము జరుగుతాయి అని 01-09-2024 ఆదివారం ఊరేగింపు పల్లకి సేవ ఉంటుందని , అందరూ పాల్గొని దేవదేవుని అశీసులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక విజయవాడ శాఖ అధ్యక్షులు, సభ్యులు జే.సురేష్ , తిరుపతి, సత్యం, పైడప్పుడు, సీతప్పుడు, శంకర్ పాల్గొన్నారు.

## ఇంద్ర మూవీ వీక్షించిన రాజధాని అమరావతి పోరాట యోధుడు మన ఎమ్మెల్యే



**విస్సన్నపేట,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** అమరావతి రైతుల శ్రేయస్సు కోరి పోరాడిన యోధుడు తిరువూరు నియోజకవర్గ ఇంద్రుడు( ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు) మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా రీరిలీజ్ ఇంద్ర మూవీని ప్రేక్షకులతో కేరింతలు కొడుతూ వీక్షించారు. స్వతహాగా మెగాస్టార్ అభిమాని అయిన అయన ఫస్ట్ రిలీజ్ నాడు ఉన్నంత అదే జోష్ తో రీ రిలీజ్ లో కూడా ఆనందోత్సవాలతో ఉర్రూతలు ఊగటం రంగురంగుల పేపర్లు చించి తెరపైకి విసరటం చూసిన వారికి ఆశ్చర్యాన్ని కలిగించింది. మెగాస్టార్ పై ఆయనకున్న అభిమానాన్ని వెలకట్టలేమని చూడ ముచ్చటైన ఎమ్మెల్యే అని అందరు అనుకుంటున్నారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు ఆయన సందర్భంగా కేక్ కట్ చేశారు.

## నరసరావుపేట డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కే నాగేశ్వరరావు



**నరసరావుపేట,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** పలనాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట డీఎస్పీగా కే. నాగేశ్వరరావు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. డిజిపి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరావును నరసరావుపేట డీఎస్పీగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఫ్యాక్షనిస్టులను, రౌడీయిజాన్ని అణచి వేసి శాంతి భద్రతలను కాపాడటంలో సమర్థవంతమైన అధికారిగా పేరున్న నాగేశ్వరరావు 2017లో నరసరావుపేట డీఎస్పీగా విధులు నిర్వహించారు. తన సర్వీసులో ఎక్కువ కాలం ఎస్సైగా, సిఐ గా పల్నాడు ప్రాంతంతోపాటు గుంటూరు జిల్లాలో పనిచేశారు. సుమారు 32 మంది ఫ్యాక్షనిస్టులు, రౌడీలకు జీవిత ఖైదు పడేటట్లు చర్యలు తీసుకున్నారు. మొదట 1989లో ఎస్ఐగా ముప్పాలలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి సీఐగా, డీఎస్పీగా పదోన్నత పొంది నరసరావుపేట, తిరుపతి, మరియు సిఐడిలో విధులు నిర్వహించారు. క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడైన నాగేశ్వరరావు ఉమ్మడి గుంటూరు జిల్లాలో జర్నలిస్టుల క్రీడా పోటీలకు తన వంతు సహాయ సహకారాలు అందించారు. గుంటూరు డిఐజిగా ఏకే ఖాన్, డీఎస్పీగా ప్రభాకర్ రావు ఉన్న సమయంలో అరండల్ పేట లో విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు జర్నలిస్టుల క్రీడా పోటీలకు సహకారం అందించడమే కాక పోలీస్ శాఖకు జర్నలిస్టులకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పేందుకు కృషి చేసినట్లు అప్పటి గుంటూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు అన్నారు.

## గ్రామపంచాయతీలో గ్రామ సభలు - ఎంపీడీవో ఎస్ వెంకటరమణ



**విస్సన్నపేట,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నకు సంబంధించి మండలంలో 12 గ్రామపంచాయతీల నందు ప్రత్యేక అధికారి సమక్షంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్ వెంకటరమణ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆమె చెప్పారు.

## చేవెంద్రపాలెం పిహెచ్సి ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ



**పెడన,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన మండలం చేవేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గీతాబాయి. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులకు పరిశీలించారు. అలాగే సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు.

## 25 న బందరులో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



**చల్లపల్లి/అవనిగడ్డ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ఈనెల 25వ తేదీ ఆదివారం మచిలీపట్నం ఆర్ కె ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఎపిఎంపిఎ) కృష్ణా జిల్లా సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎపిఎంపిఎ ప్రతినిధి ఉప్పాల మోహనకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు పాత్రికేయుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఎపిఎంపిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నే సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగే సభలో రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ, గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర ఎక్సైజ్, గనులు భూగర్భ వనరుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథులుగా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి విశిష్ట అతిథిగా, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజి ఆత్మీయ అతిథిగా, గౌరవ అతిథులుగా మాజీ ఎంపీ, తెదేపా జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు,జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బండి రామకృష్ణ హజరవ్వనున్నారు. ఎపిఎంపిఎ రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు వీర్ల శ్రీ రామ్ యాదవ్, శాఖమూరి మల్లిఖార్జున రావులు పాల్గొననున్న ఎపిఎంపిఎ కృష్ణా జిల్లా సమావేశానికి జిల్లాలోని అందరు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపిఎంపిఎ ప్రతినిధి ఉప్పాల మోహనకృష్ణ కోరారు.

## కృత్తివెన్ను నూతన ఎస్ఐ తో ఆదినారాయణ మర్యాదపూర్వక కలయిక



**కృత్తివెన్ను,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఏ పైడి బాబును మునిపెడ గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు మరియు మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ కూటమి నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి మనస్ఫూర్తిగా పలకరించటం జరిగింది. ఈ సందర్భంగా దాసరి ఆది నారాయణ మాట్లాడుతూ నూతన ఎస్సై ఏ పైడి బాబు ఇంతకు మునుపు బంటుమిల్లి ఎస్సైగా బాధ్యతలు చేపట్టి ఎనలేని సేవలను అందించారని, , శాంతి భద్రతల విషయంలో ఎస్సై పైడి బాబు అసలు రాజీనే పడరని, అనుకోకుండానే కృత్తివెన్ను పోలీస్ స్టేషన్కు ఎస్ఐ గా రావడం సంతోషకారము అని అన్నారు ఈ మర్యాదపూర్వక కలయికలో మండల ప్రధాన కార్యదర్శి పి రత్తయ్య దాసరి ఆదినారాయణ తో పాటు ఉమ్మడి నేతలు దాసరి మురళి, దాసరి నవీన్, ఆదినారాయణ, చిన్నోడు జయబాబు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నాగ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన



**నిజాంపేట్ ఆగస్టు 22 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ లో నాగ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పునః నిర్మాణ పనులకు గురువారం గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, కోలన్ జనార్ధన్ రెడ్డి,కోలన్ మోహన్ రెడ్డి, కోలన్ రుక్మా రెడ్డి, కోలన్ జైరం రెడ్డి, కోలన్ రాజ్ మోహన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ ఛైర్మెన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి దంపతులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ దేవాలయం ఎంతో మహిమాన్వితంగా దినదినాభివృద్ధి చెందుతుందని. ఈ ఆలయ పునఃనిర్మాణ పనులను తిరిగి తన చేతులమీదుగా చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురునాథ్, చుక్క సత్యనారాయణ, మురళి,మధు, సమ్మి రెడ్డి,నవీన్,బాల, నాగరాజు,శ్రీ లత,పద్మ, నిర్మల,ప్రకాష్ జగన్ మోహన్ రావు, జిఎస్ఎస్ రావు, సత్యనారాయణ, వీర రెడ్డి, మహేష్,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# షోయబుల్లాఖాన్ కు ఘన నివాళులు అర్పించిన జర్నలిస్టులు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ, దేశ ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తన కలం ద్వారా రజాకార్ల అరాచకాలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టు యోధుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెంలో గురువారం ఆయన చిత్రపటానికి జర్నలిస్టులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్ట్ లు మాట్లాడుతు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాన్ని సైతం లెకచేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమన్నారు. నిజాం నావాబు ప్రజాకంటక పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబుల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం కంకణబద్ధుడై పనిచేశారని, అందుకే తెలంగాణ సమాజం ఆయనను నిరంతరం గర్తుచేసుకుంటూనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ రవి, ఫయామ్, సురేష్, జంపన్న, అన్వర్, వినోద్, సతీష్, నరేష్, డేవిడ్ జాన్సన్, కనకరావు, సత్యనారాయణ, మందా హనుమంతు, అఫ్జల్ పఠాన్ పాల్గొన్నారు

# ఘనంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 22 (వార్తాప్రభ):**డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు కెపిహెచ్బి కాలనీ లోని జనసేన పార్టీ కార్యాలయంలో మెగా అభిమానులు, జనసైనికుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ చిరంజీవి సినిమాలే కాకుండా రక్తదానం నేత్రదానం ద్వారా ఎంతో మందికి జీవితాన్ని ప్రసాదించారు అని తెలిపారు. ఐ అండ్ బ్లడ్ బ్యాంకు ద్వారా సమాజానికి ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసైనికులు వీర మహిళలు మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా వల్లకాటి రాజకుమార్

## అభినందనలు తెలియజేసిన పద్మశాలి సంఘం నేతలు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 22 (వార్తాప్రభ):**తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా అత్యధిక మెజారిటీతో వల్లకటి రాజకుమార్ గెలుపొందారు. ఘన విజయం సాధించిన సందర్భంగా వల్లకాటి రాజ్ కుమార్ నీ గురువారం ఆల్విన్ కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం వారు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు నోముల ఆంజనేయులు నేత,జిల్లా గణేష్ నేత,శ్రీరాముల వెంకట కుమార్ నేత, బూర చిరంజీవి నేత,మక్యం నవీన్ నేత, డాక్టర్ వంగరి విష్ణు నేత, సూపల ఆంజనేయులు నేత తదితరులు పాల్గొన్నారు.



# సుజాతనగర్ లో గుట్కా అక్రమ దందా

■ నామమాత్ర తనిఖీలు ■ ఓ రెండు కిరాణా షాప్లలో గుట్కాలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ మండల కేంద్రంగా ఓ రెండు కిరాణా షాపుల్లో కొనసాగుతున్న గుట్కా అక్రమ దందా లో దాగి ఉన్న చీకటి కోణాలు వ్యాపారులు అవలంబిస్తున్న విధానాలు పేరుకే కిరాణా షాపులు ఆది నుంచి అక్రమాలే ప్రభుత్వం అధికారికంగా గుట్కా ఉత్పత్తులను నిషేధించినప్పటికీ సుజాతనగర్ లోని ఆ రెండు కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా గుట్కాలు లభ్యమవుతున్నాయి సాధారణంగా నిషేధంగా ఉన్న వస్తువులకు




మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది దీనిని అదునుగా చేసుకున్న గుట్కా వ్యాపారులు తనదైన శైలిలో మూడు పూవులు, ఆరు కాయలుగా, నడిపిస్తున్నారు గుట్కా అక్రమ వ్యాపారం సుజాతనగర్ మండలం కేరాఫ్ అడ్రస్ గా మారింది సుజాతనగర్ లో గుట్కా డాన్లుగా ఫీల్ అవుతున్న ఈ వ్యాపారులు వారి స్టైల్ లోనే వ్యాపారం చేస్తున్నారు వీరు మొదలుపెట్టిన అక్రమ గుట్కా దందా ప్రస్తుతం మూడు గుట్కాలు, ఆరు అంబర్ ప్యాకెట్లుగా, విరజిల్లుతుంది దీంతో సంబంధిత అధికారులే అండదండలు ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి ఓపెన్ గా సాగుతున్న అక్రమ దందాను అధికారులు ఎందుకు అదుపు చేయడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి గుట్కా అమ్మి అధిక లాగం పొందుతున్న వ్యాపారుల కన్నా వాటి బారిన పడిన అనారోగ్యానికి గురయ్యే వారికి పెట్టే ఖర్చు ఎక్కువ ఉందని భావనతో ప్రభుత్వం గుట్కా పై నిషేధం విధించింది కోనేళ్లుగా గుట్కా వ్యాపారంలో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందిన ఈ గుట్కా వ్యాపారులు ఈ వ్యాపారాల్ని వదులుకోవడం ఏ మాత్రం ఇష్టం లేదు 5 దొరికే గుట్కా ప్యాకెట్ నిషేధం సాకుతో,20, రూపాయలకు అమ్ముతున్నారు కాలేజీ కుర్రాళ్ళ దగ్గర నుంచి కాటికి కాలు చాపేన వృద్ధుల వరకు చాలామంది గుట్కా కి అలవాటు పడ్డారు దీంతో గుట్కా దందాకు ఎదురులేకుండా సాగుతుంది నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్న అధికారులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రజలను గుట్కా భారీ నుండి కాపాడుతుందని ఆశిద్దాం

# సైడ్ కాలువను పునరుద్ధరించాలి

■ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్




**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో గల బస్టాండు వద్ద నుండి పోస్ట్ ఆఫీస్ వరకు సైడ్ కాలువను పునరుద్ధరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ స్థానిక బసవయ్య కాంప్లెక్స్ నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు గల జాతీయ రహదారి పక్కన కాలువ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై ఆగుతుండడంతో వాహనదారులకు పాదచారులకు ఎంతో ఇబ్బందికరంగా ఉందని కాలువపై నిర్మాణాలు చేసి కాలువను పూడ్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని,కాలువను మూసివేసినా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారికి ఇరువైపులా కాలువలు ఉన్నా జాతీయ రహదారి పక్కన 5 అడుగుల కాలువ వుండాలనే నిబంధన వున్నప్పటికీ బస్టాండ్ నుండి పోస్ట్ ఆఫీసు వరకు సైడ్ కాలువ లేకపోవడంలోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు? జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి బస్టాండు నుండి పోస్ట్ ఆఫీసు వరకు సైడ్ కాలువను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,వంగా రవిశంకర్,వినయ్,సోను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ దత్తత తో ఉన్నత చదువులు చదువుతూ, స్థిర పడుతున్న అక్కలు, తమ్ముడు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 22 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ కు చెందిన వీరన్న యాదవ్ (లేట్ ) సుభద్ర కుమారుడు సుమంత్ అనే పేద విద్యార్థికి ఉన్నత చదువులకోసం స్వంత డబ్బులతో ఈ విద్యా సంవత్సరంకు గాను ఇంజనీరింగ్ కాలేజీ ఫీజు1,26,500 /- చెక్కు రూపేణా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వీరయ్య యాదవ్ గతంలో మరణించడం తో మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి ముగ్గురి పిల్లలను దత్తత తీసుకొని వారి చదువులకు ఆటంకం కల్గకూడదనే ఉద్దేశ్యంతో వారు చిన్నప్పటి నుండి నా స్వంత డబ్బులతో చదివిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ వారి జీవితాలలో వెలుగులు నింపడానికి నా వంతు సహాయ సహకారాలను అందిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ముగ్గురు పిల్లలను చదివించడం చాలా సంతోషముగా ఉందని,పెద్ద కుమార్తె గీత ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని,ఇటీవల సాఫ్ట్ వెర్ గా స్థిరపడిందని,చిన్న కూతురు హర్షిత భద్రుక కళాశాలలో పీజీ చదువుతుందని,వారి కుమారుడు సుమంత్మల్లారెడ్డి కళాశాల లో నాల్గవ సంవత్సరం చదువుతున్నాడని, ఇంజనీరింగ్ విద్యానభ్యసించడానికి గాను హొకాలేజీ ఫీజు ల నిమిత్తం ఈ విద్య సంవత్సరంకు గాను1,26,500/- రూపాయలను చెక్కు రూపేణా ఇవ్వడం జరిగిందన్నారు. తండ్రిని కోల్పోవడం,వారి ఆర్థిక స్థోమత లేక పేదవారు కావడం వలన కాలేజీ ఫీజు కట్టుకోలేని స్థోమత లేకపోవడం చదువలకు ఆటంకం కల్గకుండా,విద్యార్థి భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని ఇంజనీరింగ్ కాలేజ్ ఫీజు 1,26,500 /- రూపాయలను చెక్కు రూపేణాహొకట్టడం జరిగినది అని,గతంలో వారి తండ్రి చనిపోతే ముగ్గురు పిల్లలను దత్తత తీసుకొని వారిని ఉన్నత చదువులు ఎమ్మెల్యే గాంధీ చదివిస్తున్న సంగతి విదితమే,వారి ఆర్థిక పరిస్థితికి చలించి ఎమ్మెల్యే గాంధీ ముందు కు వచ్చి ఇద్దరి ఆడపిల్లలను గీత,హర్షితలను మరియు సుమంత్ లను దత్తత తీసుకొనిచదివించడం జరుగుతుంది,గీత అనే అమ్మాయి ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని ఇటీవల సాఫ్ట్ వెర్ ఉద్యోగిగా స్థిరపడింది,హర్షిత పీజీ చదువుతుంది. ఇద్దరి భవిష్యత్కు ఆటంకం కల్గకుండా,ఉన్నతచదువులకోసం స్వంత డబ్బులతోకాలేజీ ఫీజు కట్టడం జరిగినది. అదేవిదంగా అక్కలను స్ఫూర్తి గా తీసుకొని చక్కగా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని,మరియు ఉన్నత శిఖరాలు అందుకోవాలని,మంచి భవిష్యత్తు ను ఏర్పరచుకొని ఉన్నత లో స్థిరపడలని ఎమ్మెల్యే గాంధీ విద్యార్థి సుమంత్ ను ఆశీర్వదించడం జరిగినది. ఎప్పుడు ఏ సహాయం కావల్సిన తన వంతు కృషిహొచేస్తానని విద్యార్థికి చెప్పడం జరిగినది. దీనికి విద్యార్థి మరియు కుటుంబ సభ్యులు స్పందిస్తూహొ కాలేజీ ఫీజు కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పడం జరిగినది,మంచిగా చదువుకొని,పది మందికి ఉపయోగపడేలా ఉంటానని,నాపైచదువులకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే గాంధీ ని జీవితం లో ఎప్పటికి మర్చిపోలేనని విద్యార్థి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమంత్,తల్లి సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



# గన్ పార్క్ వద్ద జరిగిన ఏఐసీసీ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 22 (వార్తాప్రభ):**దేశవ్యాప్తంగా జరుగుతున్న అదానీ కుంభకోణాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర పిసిసి ఆధ్వర్యంలో గన్ పార్క్ వద్ద ఆందోళన నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు ఎంపీలతో కలిసి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

# రైతులకు రుణమాఫీ చేసే దాకా బిఆర్ఎస్ పోరాటం ఆగదు...

■ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి



**వలిగొండ:ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రుణమాఫీకి ప్రభుత్వం విధించిన షరతులను ఉపసంహరించుకోవాలని, రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట తప్పిందని, కొద్ది మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రైతుల ఓట్ల కోసం రుణమాఫీ హామీ ఇచ్చి నిబంధనల పేరుతో అనర్హులను చేసి రైతులను దగా చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా వర్తింపచేయాలని అన్నారు. రేషన్ కార్డు పేరుతో, ఐటీ పేరుతో, ఉద్యోగస్తుల పేరుతో, భార్య భర్తను వేరుచేసి తలా లక్ష ఇలాంటి షరతులతో రైతులను పథకానికి దూరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అదే జరిగితే బీఆర్ఎస్ పార్టీ రైతుల కోసం పోరాటం చేస్తుందని, రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణం వర్తించేదాకా మిశ్రమించేది లేదని అన్నారు. రుణం తీసుకునేటప్పుడు లేని రేషన్ కార్డు నిబంధన ఇప్పుడు ఎందుకని ప్రశ్నించారు. పట్టాదారు పాసుబుక్ ఆధారంగానే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, మాజీ రైతు బంధు మండల కో ఆర్డినేటర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి, మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగరాజు, పట్టణ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, మోటే నరసింహ, ఏనుగు అంజిరెడ్డి, మీసాల శేఖర్, పసల అన్నా మేరీ, వంగాల బిక్షపతి, కొమురెల్లి బాలకృష్ణారెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, కీసర్ల సత్తిరెడ్డి, గంగారం రమేష్, ఢిల్లీ మల్లారెడ్డి, చేగూరి గోపాల్, నాగెల్లి యాదగిరి, పెద్దింటి సత్తిరెడ్డి, కొండూరు వెంకటేశం, ఓరుగంటి స్వామి, పోలేపాక బిక్షపతి, పోలేపాక సత్యనారాయణ, ఎడవెల్లి శాంతి కుమార్, బొడిగె లింగస్వామి, కచమల్ల శేఖర్, రాంరెడ్డి, సురేష్, బెల్లి నరసింహ, కూచిమల్ల సుధాకర్, బుగ్గ మల్లేశం, మర్రి వెంకన్న, అంజయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎద్దు ఏడిస్తే ఎవుసం నిలువదు...

## రైతు కన్నీరు పెడితే రాజ్యం నిలువదు -బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన అనంతరం మహా ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు



**దుండిగల్ ఆగస్టు 22 (వార్తాప్రభ) :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ లోని దుందిగల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు గురువారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేశారు. మొదట అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన బిఆర్ఎస్ శ్రేణులు, అనంతరం మహాధర్నా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్లు, రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఆలోచనతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రేషన్ కార్డును సాకుగా చూపి రుణమాఫీని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని. ఎన్నికల ముందు గుర్తురాని రేషన్ కార్డులు ఎన్నికల తర్వాత ఇప్పుడు గుర్తుకొస్తున్నాయా...? అని ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని భౌరంపేట సహకార సంఘం బ్యాంకులో మూడు కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా కేవలం నాలుగు లక్షల రూపాయల రుణమాఫీ చేసి అందరికీ రుణమాఫీ చేశామంటూ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తూతూ మంత్రంగా రుణమాఫీ చేశామంటూ చేతులు దులుపుకోకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి బేషరతుగా రుణమాఫీ చేయాలని, అందరికీ రుణమాఫీ చేసేవరకు కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, చైర్మన్ లు,కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పాక్స్ డైరెక్టర్లు, రైతు సంఘాల నాయకులు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మున్సిపల్ ఆఫీసులోఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి ఆగస్టు 22 (వార్తాప్రభ):** మందమర్రి మున్సిపాలిటీకి విచ్చేసిన జిల్లా కలెక్టర్ .కుమార్ దీపక్. కార్యాలయంలో సమావేశం నిర్వహించి ప్రజా పాలన సహాయ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినారు తదుపరి వార్డ్ నెంబర్ 1, 2 యాపల్, రామాలయం వీధిలో పారిశుద్ధ్య నిర్వహణను తనిఖీ చేయడం జరిగింది.

# ఎడిటోరియల్

## చంద్రబాబు మార్క్ ఇంకా ఏపీలో కనపడలేదా ?

చంద్రబాబు అంటే విజనరీ అని పేరు. బాబు అంటే అడ్మినిస్ట్రేటర్ అని కూడా పేరు. ఉమ్మడి ఏపీ సీఎం గా తొమ్మిదేళ్ళ పాటు పాలించిన చంద్రబాబు తనదైన మార్క్ పాలనలో చూపించారు. ఇక 2014 నుంచి 2019 దాకా విభజన ఏపీలో కూడా ఆయన తన పద్ధతిలో పాలన సాగించారు. ఇపుడు నాలుగవ సారి ఏపీకి సీఎం అయిన చంద్రబాబు తన మార్క్ వేస్తున్నారా అన్నదే చర్చనీయాంశంగా మారింది.ఏపీలో చంద్రబాబు వస్తే పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది అనుకున్న వారికి ఇపుడు కొంత నిరాశ అయితే తప్పడం లేదు. ఇంకా ఆ దిశగా సంకేతాలు ఏవీ లేకపోవడమే దానికి కారణం. దీంతో ప్రజలు బాబు మార్క్ ఏదీ అని చర్చించుకుంటున్నారు. ఇక ప్రభుత్వం బయటకు ఏమీ చెప్పకపోయినా పాలన సాగుతున్న తీరు అడపా తడపా కూటమి మంత్రులు నేతలు ఇస్తున్న ప్రకటనలు బట్టి చూస్తే ఈ ఏడాదికి సంక్షేమ పథకాలు అన్నవి లేవు అన్న క్లారిటీ వస్తోంది.బాబు వస్తే రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది అని భావించినా ఆ రంగం కూడా ఏపీలో ఏమీ పెద్దగా పెరగలేదు. దాంతో పాటు నగదు బదిలీ పథకాలు ఏవీ జనాలకు చేరలేదు. మరో వైపు చూస్తే అభివృద్ధి అన్నది కూడా పట్టాలెక్కలేదు. సగటు జనం తీరు ఎలా ఉంది అంటే అభివృద్ధి కావాలా డబ్బులు కావాలా అంటే డబ్బులే కావాలని అంటున్నారు.జగన్ డబ్బులు ఇచ్చినా ఓట్లు ఆయనకు రాలేదు, ఘోరంగా అధికారం నుంచి దిగిపోయారు. ఆ విషయమే కూటమిలో చర్చగా ఉంది. అలాగని పథకాలను ఆపేస్తే మాత్రం మొదటికే మోసం వస్తుంది అని అంటున్నారు. ఇది సాదా జనం చెప్పే మాట కాదు మేధావులు అంటున్న మాట.మరో వైపు చూస్తే జగన్ ఓడినా 40 శాతం ఓట్లు వచ్చాయి అంటే అవి నగదు బదిలీ పథకాల వల్లనే అని కూడా విశ్లేషిస్తున్నారు. అయితే జగన్ చేసిన తప్పు ఏమిటి అంటే అభివృద్ధి ఏమీ ఏపీలో చేయకుండా కేవలం నగదు బదిలీ పథకాలు నమ్ముకోవడం. దాని వల్లనే ఆయన నిండా మునిగారు అని అంటున్నారు.ఇక జగన్ ఎమ్మెల్యేల మీద కంట్రోల్ పెట్టుకోలేకపోయారు. అదే సమయంలో వారితో ఒక్క సమావేశం కూడా నిర్వహించలేక పోయారు. ప్రజల నుంచి గెలిచి వచ్చిన ఎమ్మెల్యేలకు ఏ మాత్రం అధికారం లేకుండా చేసి వాలంటీర్లను తెచ్చి నెత్తిన పెట్టారు. దాంతో జగనే దారుణంగా ఓటమి చూసారు. ఈ మొత్తం వ్యవహారంలో క్యాడర్ కూడా ఫుల్ సైలెంట్ కావడమే వైసీపీకి కొట్టిన శాపం అని కూడా అంటున్నారు. క్యాడర్ కి ఏమీ చేయకపోవడమే జగన్ చేసిన మరో తప్పు అని అంటున్నారు.అదే చంద్రబాబు విషయం తీసుకున్నా క్యాడర్ కి ఏమీ ఇప్పటిదాకా అయితే చేయలేదు అని అంటున్నారు. ఓట్లేసి భారీ మెజారిటీతో బంపర్ సీట్లు ఇచ్చిన ప్రజలకు కూడా బాబు ఏమీ చేయలేదు. అన్నా క్యాంటీన్లు అన్నది పెద్ద సంక్షేమ పథకం ఏమీ కాదు. ప్రైవేట్ గా కూడా దాతలు చాలా మంది భోజనం పెడుతున్నారు. అలా నిత్యాన్నదానం ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉంటాయి. ఇదంతా ఎవరి ఆర్థిక స్తోమత ఎంత అన్న దానిని బట్టి ఉంటుంది.ఈ రోజులలో చూస్తే జనాలు చాలా తెలివి అయిన వారుగా చెప్పాలి. వారు ఏ ఒక్కటీ మిస్ కారు. అన్నింటినీ గమనిస్తూనే ఉంటారు. బాబు పథకాలను ఎపుడు ఇస్తారు అన్నది కూడా ఎదురు చూస్తున్నారు. అలాగే మద్యం ధరలు ఎపుడు తగ్గిస్తారు అని కూడా ఆలోచిస్తున్నారు. హామీ మేరకు మద్యం ధరలను తగ్గించి నాణ్యమైన మందును అందించవచ్చు. కానీ అలా ఒక్కసారిగా మద్యం ధరలను తగ్గిస్తే ఆదాయం తగ్గి రాష్ట్ర ఖజానా వెలవెలబోతోంది అని అధికారులు ప్రభుత్వానికి చెబుతున్నారు.ఇక గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరూ ఖాళీగా ఊరుకోరు కదా. అందుకే వారు పని మొదలెట్టేశారు అని అంటున్నారు. ఉద్యోగుల బదిలీల విషయంలో పెద్ద ఎత్తున సొమ్ము చేతులు మారింది అని అంటున్నారు. ఈ మేరకు నివేదికలు కూడా కూటమి సర్కార్ పెద్దల వద్దకు వెళ్లాయని అంటున్నారు.జగన్ కి ఎమ్మెల్యేల మీద కంట్రోల్ ఎలా లేదో బాబుకు కూడా అదే విధంగా ఎమ్మెల్యేల మీద కంట్రోల్ లేకుండా పోయింది అని కూడా అంటున్నారు. ఎందుకు అంటే ఉద్యోగులు అధికారుల బదిలీ విషయంలోనే ఎమ్మెల్యేలు చాలా ముందుకు పోయారు. డబ్బులు పెద్ద ఎత్తున చేతులు మారాయి అన్న ప్రచారంలో వాస్తవాలు ఏమిటి అన్నది తెలియాల్సి ఉంది.మరో వైపు చూస్తే ప్రపంచం అంతా ఆర్థిక మాంద్యం ఉంది.ఈ నేపథ్యంలో హెచ్ సీ ఎల్ ఏకంగా ఏపీలో 15000 ఉద్యోగాలు సృష్టించి ఇవ్వగలదా అన్నది కూడా మరో చర్చగా ఉంది. దీని మీద కూటమి పెద్దలు చెబుతున్నది కూడా ఆలోచించాల్సి ఉంది అని అంటున్నారు. ఒక వైపు చూస్తే అమెరికాలో పెద్ద ఎత్తున జాబ్ మార్కెట్ అయితే పడిపోయింది అని అంటున్నారు. కానీ హెచ్ సీ ఎల్ మాత్రం సాప్ లో ఏకంగా 15 వేల ఉద్యోగాలు ఎలా ఇవ్వగలదు అన్న చర్చ కూడా ముందుకు వస్తోంది.

## వెన్నెలమ్మ పదాలు



మంచిదైతే తీరు
అదుపు చేస్తే నోరు
తెచ్చిపెట్టును పేరు
ఓ వెన్నెలమ్మ!
మేలు చేయును పైరు
తల్లివంటిది ఊరు
జనుల క్షేమము కోరు
ఓ వెన్నెలమ్మ!
పరుగు తీయును యేరు
తీర్చు దాహము యేరు
శ్రేష్ఠమైనది నీరు
ఓ వెన్నెలమ్మ!
వదరబోతుల నోరు
వట్టి సంద్రపు హోరు
కోరునెప్పుడు పోరు
ఓ వెన్నెలమ్మ!

**-గద్వాల సోమన్న**
9966414580

## సాగునీటి రంగ నిపుణుడు కన్నయ్య నాయుడుకు ఘన సత్కారం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ప్రముఖ సాగునీటి రంగ నిపుణుడు కన్నయ్య నాయుడుని ఏపీ సచివాలయంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ కాల్ కు స్పందించి తుంగభద్ర డ్యాం 19వ గేటు మరమ్మతు పనులను కన్నయ్య సమర్ధవంతంగా పూర్తి చేయించారన్నారు. వరద ప్రవాహం ఉధృతంగా సాగుతున్న సమయంలోనే ఏపీ, కర్ణాటక అధికారుల సహకారంతో స్టాఫ్ లాగ్ గేటును విజయవంతంగా అమర్చారని చెప్పారు. దీంతో సుమారు 30 టీఎంసీల నీరు వృధా కాకుండా అడ్డుకోగలిగారన్నారు. కన్నయ్య నాయుడు చేసిన విశేష కృషి అందరికీ ఆదర్శమని కితాబిచ్చారు.

# శరవేగంగా నిర్మాణమౌతున్న దూండి గణేష్ 72 అడుగులు మట్టి విగ్రహం

- ఆర్యవైశ్యులు ఎక్కడ తాము తగ్గారో అక్కడే తమ సత్తా చాటుకోడానికి రంగం సిద్ధం

**(యేమినేని వెంకట రమణ)**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 72 అడుగులు ఎత్తైన గణేష్ మట్టి విగ్రహం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దూండి గణేష్ సేవాసమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7 న జరగనున్న వినాయక చవితి వేడుకలు ఈ సారి ఎంతో ప్రతిష్టాత్మకంగా జరపాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షులు దూండి రాకేష్ బృందం తమ సత్తా చాటనుంది. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని లేబర్ కాలనీ స్టేడియం స్థలంలో ఈ 72 ఎత్తు మట్టి వినాయక విగ్రహం ఏర్పాటు చేస్తున్న విషయం తెల్సిందే. గతేడాది కార్తీక మాసం లో దూండి రాకేష్ ఆధ్వర్యంలో కృష్ణా నది ఒడ్డున భారీ ఎత్తున ఆర్యవైశ్య నాయకులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోగా ఆనాటి మంత్రి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు తనకున్న పలుకుబడితో ఆ కార్యక్రమాన్ని విజయవంతం కాకుండా చేశారనే అభియోగాలు మూతగట్టుకొన్నారు. ఆనాటి వైసీపీ పాలన అలా ఏకపక్షంగా సాగిందనే చెప్పాలి. దేవునికి సంభందించిన పూజలు, వ్రతాలు రాజకీయాలతో భ్రష్టు పట్టించారు. కాగా ఆనాడు తాను ఎక్కడైతే అవమానాలు పాలయ్యారో అదే నియోజకవర్గ పరిధిలోనే తమ సత్తాని చాటుకోవాలని నిర్ణయించుకొన్న ఆర్యవైశ్యులు ఇప్పుడు 72 అడుగులు ఎత్తులో భారీగా గణేష్ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే రాజకీయ పార్టీలు రొచ్చులో కూరుకుపోయినా... దెబ్బకు దెబ్బ అన్నట్టుగా ఆనాడు రాజకీయ పార్టీలు విభేదాలు భౌతిక దాడులకు దారి తీయకుండా ఆర్యవైశ్యులు భక్తి రూపంలో, పూజలు, వ్రతాలు రూపంలో పోటీలు పడ్డం జరిగుతుంది. ఏదేమైనా రాజకీయ కక్షలు కార్పణ్యాలతో కులాల్లో కుమ్ములాటలు నేడు సహజంగా మారాయి.కానీ అతి గొప్పవిషయం ఏంటంటే ఆర్యవైశ్యులు పూజలు, వ్రతాలు ద్వారా తమ తమ సత్తాను చాటుకోవడమే....

# మహా మండపం పై ఏర్పాటు చేసింది మూడు రంగుల వస్త్ర అలంకరణ మాత్రమే జాతీయజెండా కాదు

- ఆగస్టు 15 న ఓం కారం మలుపువద్ద మాత్రమే జాతీయ జెండా ఎగిరేశాము
- జెండా ఆవిష్కణపై రేగిన వివాదంపై దుర్గ గుడి అధికారుల వివరణ

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొన్ని వాట్సాప్ సామాజిక మధ్యమాములలో దుర్గ గుడిలో మహామండపం పై ఏర్పాటు చేసిన జాతీయ జెండాకు అవమానం అని ప్ర చారం అవుచున్న వార్తను ఆలయ అధికారులు ఖండించారు.అలాగే దానికి సంబంధించిన వివరణ ఇచ్చారు.ఆగస్ట్ 15 వ తారీకున దేవస్థానం వారు ఘాట్ రోడ్లోని ఓం టర్నింగ్ వద్ద మాత్రమే జెండా వందనం కార్యక్రమం నిర్వహించారన్నారు.మహామండపం పై ఉన్నది ఆ రోజు(పట్టణంలో పలు చోట్ల ఇతర శాఖల వారు జాతీయ భావం కోసం అలంకరణగా కట్టిన విధముగా) అలంకరణ కోసం ఉపయోగించిన 50 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పు ఉన్న 3 రంగుల వస్త్రం మాత్రమే అని, జాతీయ జెండాను ఘాట్ రోడ్ నందు మాత్రమే ఎగరవేయడం జరిగిందని వివరణ ఇచ్చారు. అంతే గానీ సదరు వస్త్రం ను కొందరు జాతీయ జెండాగా కట్టినట్లు అపోహ పడి,సామాజిక మాధ్యామములలో ప్రచారం చేస్తున్న విధముగా జాతీయ జెండాకు అవమానం అన్న విషయం పూర్తిగా అవాస్తవం అని తెలియజేయడమైనది. ఆగష్టు 15 రోజున అత్యంత భక్తి శ్రద్దలతో, జాతీయ భావముతో అందరి సమక్షంలో దేవస్థానం వారు జెండా వందనం చేయడం జరిగినది. కావున సదరు విషయములు గమనించవలసినదిగా కోరుతున్నామని దుర్గ గుడి కార్యనిర్వాహణాధికారి.కే ఎస్ రామారావు గురువారం ఓ ప్రకటనలోపేర్కొన్నారు

# పరిమళించిన లుంబిని విద్యార్థుల మానవత్వం

**మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం చేసిన లుంబిని విద్యాలయం**

**వాచ్ మెన్ వైద్య ఖర్చులకు 40 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత**



**చేజర్ల ఆగష్టు 22 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల అయిన లుంబిని విద్యాలయంలో గతంలో 15 సంవత్సరాలు వాచ్ మెన్ గా పనిచేసిన బి.నరసింహులు కొద్ది రోజులుగా అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరడం జరిగినది.ఈ విషయం తెలుసుకున్న ఆ పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు ప్రతిరోజు ఆప్యాయంగా పలకరించే ఆ వాచ్ మెన్ నరసింహులు ఆసుపత్రి పాలవ్వడంతో ఆరోగ్యం కుదుటపడాలని ఆయన వైద్య ఖర్చులకు లుంబిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం కలిపి మానవతా దృక్పథంతో 40 వేల రూపాయలు పోగు చేసి ఆర్థిక సాయంగా ఆ కుటుంబానికి గురువారం అందజేయడం జరిగింది.మా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మనసు చాలా గొప్పదని ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండాలని వారు చేసిన ఈ చిరు సాయంకి పాఠశాల యాజమాన్యం తరపున కరస్పాండెంట్ బి రమేష్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు విద్య విజ్ఞత విజ్ఞానం అందించే విధంగా నాణ్యమైన చదువులు నేర్పిస్తూ సమాజంలో మనతో పరిచయం ఉన్నవారు ఆపదలో ఉంటే ఆదుకునే విధంగా విద్యార్థులకు మానవతా విలువలు నేర్పించే విద్యాసంస్థగా లుంబిని విద్యాలయం ఈ మండలంలో ఉండడం గర్వించదగ్గ విషయమని మండల ప్రజలు పలువురు ఆ పాఠశాలను ప్రశంసిస్తున్నారు.





# 'ఎమ్. కె. బేగ్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని హిమజకు కూచిపూడి లో రాష్ట్ర స్థాయి అవార్డు"

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలోని అజిత్ సింగ్ నగర్, స్థానిక ఎమ్. కె. బేగ్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాల లో 5వ తరగతి చదువుతున్న బత్తుల హిమజ కూచిపూడి నాట్యంలో ప్రావీ ణ్య తను గుర్తించి రాష్ట్ర స్థాయి అవార్డు ను పొందినట్లు హెచ్. ఎమ్. ఎస్. ఇమామ్ బాషా తెలిపారు. బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన 15 వ మెగా ఈవెంట్ హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీ త్యాగరామ గాన సభా విక్కీ మాస్టారు నెత్రుత్వంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి హిమజ మాత్రమే పాల్గొనినట్లు బాషా చెప్పారు.ఉదయం జరిగిన పాఠశాల అసెంబ్లీ లో హిమజకు, వారి అమ్మకు, టీచర్లు,విద్యార్థులు, అభినందనలు తెలిపారు. హిమజ తల్లి కుసుమ,తండ్రి కోటేశ్వరరావు, పండ్ల వ్యాపారం చేస్తున్నారు. హిమజ కు నాట్యాన్ని నేర్పిన శైలజ కు కూడా అభినందనలు తెలిపారు.

# ఘనంగా చిరంజీవి 69 వ జన్మదిన వేడుకలు



**అమలాపురం:ఆగస్టు 22 (వార్తా ప్రభ ప్రతినిధి):** సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు స్థానిక గడియార స్తంభ సెంటర్లో అత్యంత వైభవంగా చిరంజీవి యువత నాయకులు నల్లా చిట్టిబాబు, యేడిద శ్రీను, నల్లా నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు , పాల్గొన్ని బర్త్డే కేక్ కట్ చేసి పేదలకు వస్త్రాలు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు, కల్వకొలను తాతాజీ, నల్లా విష్ణు , యాళ్ళ దొరబాబు, అల్లాడి స్వామినాయుడు, నల్లా శ్రీధర్, లింగోలు పండు, కంచిపల్లి అబ్బులు, నల్లా పవన్,మొల్లల పోలయ్య, చిక్కం సుధా, దున్నాల దుర్గ, , ఆర్ .డి.యస్ .ప్రసాద్, వగ్రే శేషు, వాకడ సుబ్రమణ్యం,బట్టు పండు ,పోలిశెట్టి రాము, మైపాల తాతాజీ, నల్లా చిన్ని, గండి స్వామి, చిక్కల సతీష్, పిండి రాజా, ఆచంట శ్రీను, వేమ నరసింహారావు ,సిద్ధబత్తుల చిన్న , అధిక సంఖ్యలో మెగా అభిమానులు పాల్గొన్నారు

# ఆడపిల్లలు అందరికీ రక్షణ కల్పించండి

**కొత్తపేట సి ఐ ఎస్ కొండలరావు కి వినతిపత్రం అందించిన ఐద్వా నేతలు**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) పశ్చిమ నగరకమిటి కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి మరియు సభ్యులు గురువారం కొత్తపేట సి ఐ ఎస్ కొండలరావు ని స్వయంగా కలిసి ఆడపిల్లల పై జరుగుతున్న ఆగడాలపై నిఘా ఉంచాలని ఆడపిల్లలు అందరికీ రక్షణ కల్పించాలని వినతిపత్రం అందజేశారు. మహిళలు, ఆడపుల్లలు రక్షణ నిమిత్తం వారా వినతిపత్రం అందజేశారు.విజయవాడ పశ్చిమ నియోజక వర్గం పేరు పొందిన విద్యాసంస్థ ( శ్రీ చైతన్య) స్కూలు నందు విద్యార్థిని, విద్యార్థులు వేధింపులకుగురైఅవుతున్నారని మా దృష్టికి వచ్చిందని. పోతిన హేమ సాయి అనే లెక్కల మాస్టారు. మైనర్ బాలికలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థులు చెప్తున్నారు. కావున సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు రక్షలు కల్పించాలని. శ్రీచైతన్య విద్యా సంస్థలనందు ఇటువంటి ఘటనలను జరగకుండా కంప్లెయింట్ బాక్స్ ఏర్పాటు చేసి వాటిపైన కూడా పోలీసులుకూడా దృష్టిపెట్టాలని ఐద్వా గావిజ్ఞప్తి చేస్తున్నాము. నగర ఐద్వా కమిటి సభ్యులు.ఐద్వా పశ్చిమ నియోజక కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మీ తదితరులు ఈ వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

# యారవ శ్రీనన్నకు అభినందనలు తెలిపిన ముస్లిం టిడిపి శ్రేణులు



**కనిగిరి ఆగస్టు 22 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో యారవ శ్రీనివాసులుకు టిడిపి ముస్లిం శ్రేణులు, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య అభినందనలు తెలిపారు. డేరింగ్ అండ్ డాషింగ్ లీడర్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో త్వరలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి పగ్గాలు చేపడుతున్నందున ముస్లిం సోదరులు పామూరు ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, షేక్ చిన్న హాజీ మలన్ (అష్రఫ్ రైస్ ట్రేడర్స్) షేక్ సింగనపల్లి హాజీ మస్తాన్, షేక్ ముప్పర్లపాటి బాదుల్లా, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మొబీనా మౌలాలి, షేక్ అబ్దుల్, షేక్ మస్తాన్ లు దుశ్యాలతో సత్కరించి, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో యారవ శీనన్న పామూరు పట్టణంలో ఒక ప్రభంజనం సృష్టించి, ట్రబుల్ షూటర్ గా పేరుగాంచి, పామూరు పట్టణంలో టిడిపికి భారీ మెజారిటీ రావటానికి అహర్నిశలు కృషి చేసినందుకు యారవ శీనన్నకు సముచితస్థానం కల్పించారని శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి ముస్లిం సోదరులు, కావిటి వెంకటసుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా భీమా నాయక్



**కనిగిరి ఆగస్టు 22 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా భీమా నాయక్ గురువారం విధులలో చేరినారు. భీమా నాయక్ ఒంగోలు డి సి ఆర్ బి నుండి పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ అయినారు. పామూరు పట్టణంలో ప్రధానమైన ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని, ప్రజలు, వాహనదారులు, షాపుల యజమానులు కోరుతున్నారు

# ఆలయ ప్రతిష్ఠ లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి ఆగస్టు 22 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం లోని ఇనిమెర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతా సమేత కోదండరామ స్వామి వారి దేవస్థానం ప్రతిష్ట కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ దేవస్థాన ప్రతిష్ట కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని శేష వస్త్రాలతో సత్కరించారు. అనంతరం ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద పండితులచే ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లబోతుల వెంకటేశ్వర్లు, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, పామూరు, సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి,గ్రామస్తులు భారీ సంఖ్యలో దేవస్థాన ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్నారు.




# హార్ట్ సింబల్ తో అందమైన నిధి

సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావంను చూపించలేక పోయాయి. అయినా కూడా అందాల నిధి కి రామ్ కు జోడీగా ఇస్మార్ట్ శంకర్ లో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఈ అమ్మడు టాలీవుడ్ లో బిజీ హీరోయిన్ గా మారి పోయింది. తెలుగు తో పాటు ఇతర భాషల సినిమాలు మరియు సిరీస్ ల్లో నటించడం ద్వారా ఈ అమ్మడు ప్రేక్షకులను



అలరిస్తూ వస్తోంది. ప్రస్తుతం నిధి అగర్వాల్ హరి హర వీరమల్లు సినిమాతో పాటు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ లో కూడా నటిస్తోంది. ఒక వైపు పవన్ కళ్యాణ్ మూవీ లో మరో వైపు ప్రభాస్ మూవీ లో నటిస్తున్న నేపథ్యం లో ఫ్యాన్స్ సర్‌ప్రైజ్ అవుతున్నారు. ఈ స్థాయిలో స్టార్ హీరోలకు జోడీగా నటిస్తున్న అందాల నిధి అగర్వాల్ మరో వైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా అందమైన తన ఫోటోలను షేర్ చేస్తూ వార్తల్లో ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఒక ప్రముఖ కంపెనీ ఆండ్రాయిడ్ మొబైల్ ను ప్రమోట్ చేయడం కోసం, ఆ మొబైల్ యొక్క పిక్చర్ క్వాలిటీ ని చూపిస్తూ ఈ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. హార్ట్ సింబల్ పెట్టి ఫోటో కు ఫోజ్ ఇచ్చిన నిధి అగర్వాల్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గత ఏడాది కొన్ని కారణాల వల్ల ఎక్కువ సినిమాలు చేయలేక పోయిన ఈ అమ్మడు ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాల కారణంగా వరుసగా సినిమా ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ ఆమె సన్నిహితులు ఇంకా ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిధి అగర్వాల్ తెలుగు లో చేసిన సినిమాలు గతంలో ఆమె అందాలను చూపించిన విషయం తెల్సిందే. తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలో పొట్టి గౌన్ లో కూడా చాలా అందంగా క్యూట్ గా నిధి అగర్వాల్ ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ముందు ముందు కూడా నిధి అగర్వాల్ ఇలాంటి అందమైన ఫోటో లను షేర్ చేయడం ద్వారా తప్పకుండా మరింత మంది స్టార్ హీరోల సినిమాల్లో నటించడం మాత్రమే కాకుండా టాలీవుడ్ లో టాప్ స్టార్ హీరోయిన్ గా నిలిచే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.

# ముఫాసా 'మహేష్'.. ఏమన్నారంటే..



డిస్నీ రూపొందిస్తున్న "ముఫాసా: ది లయన్ కింగ్" అనే ప్రతిష్టాత్మక చిత్రానికి సూపర్‌స్టార్ మహేష్ బాబు తన వాయిస్‌ను అందించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమా డిసెంబర్ 20 తెలుగులో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. డిస్నీ ఈ చిత్రాన్ని తెలుగులో మరింత బలంగా ప్రేక్షకులకు చేరవేయాలన్న ఉద్దేశంతో మహేష్ బాబును ముఫాసా పాత్రకు ఎంపిక చేసింది. మహేష్ బాబు ఈ సినిమాకు వాయిస్ ఓవర్ ఇవ్వడం తనకెంతో ప్రత్యేకమని, కుటుంబాన్ని ఎంతగానో ప్రేమించే తండ్రిగా ముఫాసా పాత్రలో మాట్లాడడం గొప్ప అనుభవంగా మారిందని పేర్కొన్నారు. "డిస్నీ చిత్రాలు నాకు ఎంతో ఇష్టం. ముఫాసా పాత్ర, తండ్రిగా తన కుమారుడిని మార్గదర్శనం చేయడమే కాకుండా, తన గుంపును సంరక్షించే రాజు అయినందున నాకు బాగా ఆకట్టుకుంది. నా కుటుంబం అంటే నాకు ఎంతో ప్రీతిగా ఉంటుంది. అందుకే ఈ డిస్నీ ప్రాజెక్ట్‌లో భాగం కావడం నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపించింది. నా కుటుంబం, అభిమానులతో కలిసి తెలుగు వెర్షన్‌ను థియేటర్లో చూడటానికి ఎదురు చూస్తున్నాను" అని మహేష్ బాబు అన్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు బారీ జెన్కిన్స్ తెరకెక్కించగా, అనేక విభిన్న పాత్రలను ప్రాణం పోసేలా డిజైన్ చేశారు. లైవ్-యాక్షన్ ఫిల్మ్ మేకింగ్ టెక్నిక్‌తో పాటు ఫోటోరియల్ కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజరీ ని మిళితం చేసి రూపొందించారు. తెలుగులో మహేష్ బాబు ముఫాసాగా వినిపించనుండగా, బ్రహ్మానందం పుంబా పాత్రలో, అలీ టిమోన్ పాత్రలో తమదైన శైలిలో ప్రేక్షకులను అలరించనున్నారు. డిస్నీ స్టూడియోస్ హెడ్ బిక్రమ్ మాట్లాడుతూ, "ప్రతీ కథను ప్రేక్షకులకు మరింత దగ్గరగా తీసుకురావడమే మా లక్ష్యం. ముఫాసా పాత్ర ప్రేక్షకులకు స్ఫూర్తిదాయకం. తెలుగులో మహేష్ బాబు వాయిస్‌లో ఈ పాత్రను ప్రాణం పోసేలా చేయడం మా ఆలోచనకు మించిన ఆనందంగా ఉంది," అని చెప్పారు. ఈ చిత్రం చిన్నతనంలో అనాథగా మారిన ముఫాసా ఎలా రాజుగా ఎదిగాడో ఆ కథను చూపించనుంది. మహేష్ బాబు అందించిన డబ్బింగ్, ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ అవ్వడంలో కీలక పాత్ర పోషించనుందని భావిస్తున్నారు. ఈ చిత్రానికి లిన్-మాన్యుయెల్ మిరాండా సంగీతం అందించడం విశేషం. మహేష్ బాబు వాయిస్ ఓవర్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిమానులు ఇప్పటికే భారీగా ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

# తల్లి కోసం మొక్క స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి

■ ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో మొక్కను నాటి పర్యావరణను పరిరక్షిద్దాం ■ జిల్లా కలెక్టర్ డా.జి. సృజన



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 22(వార్తా ప్రభ ప్రతినిధి):-** మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఏకైక మార్గమని తల్లిపై ఉన్న ప్రేమ గౌరవానికి స్ఫూర్తిగా ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా కాలుష్య రహిత భవిష్యత్తుకు దోహదపడినవారమవుతామని జిల్లా కలక్టర్ డా.జి. సృజన అన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ జి. సృజన ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి మొక్కలను నాటారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా అనేక సమస్యలను ఎదురుకోవలసి వస్తుందన్నారు. ముఖ్యంగా తుఫాన్, ఉప్పెన, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు జీవన విధానంలో వైవిధ్యమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షణ వాతావరణ సమతుల్యానికి మొక్కలు నాటడమే ప్రధాన కర్తవ్యమన్నారు. 2025 మార్చి నాటికీ దేశ వ్యాప్తంగా 140 కోట్ల మొక్కలను నాటలనే లక్ష్యంతో దేశ ప్రధానమంత్రి సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారి తల్లిపై ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగానికి గుర్తుగా ఒక మొక్కను నాటడం ద్వారా తల్లిని గౌరవించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు చెరువు గట్లు కాలవ గట్లు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. సునీత మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటి సంరక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో కొబ్బరి, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, నేరేడు వంటి ఫల మొక్కలతో పాటు మల్లె, గులాబి, మందారం తదితర పూల మొక్కలను నాటి విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో రామకృష్ణ నాయక్, గ్రామ సర్పంచ్ బి. కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్లాంట్ మేనేజర్ కె. ఉషా, ఏపీవో ఎం. ప్రమీల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# పైడితల్లి అమ్మవారి ఉత్సవానికి ముహూర్తం ఖరారు.. జాతరకు ఏర్పాట్లు ప్రారంభం..





ఉత్తరాంధ్ర పెద్ద పండుగగా చెప్పుకునే విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమాను పండుగకు ముహూర్తం ఖరారు చేశారు ఆలయ అర్చకులు. పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతరంటే ఉత్తరాంధ్రవాసులకు ఒక సంబరం. జీవితంలో ఒక్కసారయినా ఆ జాతరను చూసి తరించాలని అందరూ పరితపిస్తుంటారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న పైడితల్లి అమ్మవారి జాతర కోసం ఇప్పటికే అధికారులు పనులు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పండుగగా జరిపే ఈ పండుగకు విజయనగరంతో పాటు విశాఖపట్నం, శ్రీకాకుళం, తెలంగాణ, ఒడిస్సా, ఛత్తీస్?ఘడ్ రాష్ట్రాల నుండి కూడా లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోతారు. నలభై రోజుల పాటు సాగే ఈ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. పైడితల్లి పండగ వచ్చిందంటే అందరూ ఆనందోత్సవాల్లో మునిగిపోతారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న అమ్మవారి పండగకు ముహూర్తం ఖరారు చేశారు అధికారులు. సెప్టెంబర్ 20 భాద్రపద బహుళ తదియ రోజున మండల దీక్షతో ప్రారంభమవనున్న ఈ పండుగ అదే రోజు ఉదయం 11 గంటలకు అమ్మవారికి పందుగ రాట వేసి ఉత్సవాలు ప్రారంభిస్తారు. అక్టోబర్ 14 న అమ్మవారి తొల్లెళ్ల ఉత్సవం జరుగనుండగా, ప్రధాన ఘట్టమైన సిరిమాను ఉత్సవం అక్టోబర్ 15న జరగనుంది. అక్టోబర్ 22వ తేదీ మంగళవారం పెద్దచెరువులో అమ్మవారి తెప్పోత్సవం, 27 సాయంత్రం కలశ జ్యోతుల ఊరేగింపు జరుపుతారు. అక్టోబర్ 29న మంగళవారం చదురుగుడి వద్ద ఉయ్యాల కంబాల మహోత్సవం, 30న బుధవారం వనం గుడి ఆవరణలో చండీహోమం, పూర్ణాహుతి, దీక్షా విరమణ ఉదయం ఎనిమిది గంటల నుండి సాగుతాయి. సిరిమానోత్సవంలో భాగంగా అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు అధికారులు. ఈ పండుగలో ప్రధాన ఘట్టమైన అమ్మవారి సిరిమానును ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకట్రావు ఎనిమిదవ సారి సిరిమానును అధిరోహించి భక్తులకు అమ్మవారి ప్రతిరూపంగా దర్శనం ఇవ్వనున్నారు. అమ్మవారి సిరిమాను జాతర ఆలయ సంస్కృతి, సంప్రదాయాలతో సాగనుంది. గజపతిరాజుల ఆడపడుచు అయిన పైడితల్లి అమ్మవారి పండుగకు గజపతిరాజుల వారసులు, ఆలయ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు పర్యవేక్షణలో సాగనుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజులు పండుగకు కావలసిన అన్నిరకాల ఏర్పాట్లు కోసం ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

# ఇంట్లో గుడ్లగూబ విగ్రహాన్ని పెట్టుకోవడానికి వాస్తు నియమాలున్నాయి.. ఎక్కడ .. ఏ దిశలో పెట్టుకోవాలంటే..



తరచుగా ప్రజలు ఇల్లు కట్టేటప్పుడు వాస్తు నియమాలను పాటిస్తారు. చాలా మంది ఇంట్లోఏర్పాటు చేసుకునే గదులు, వస్తువుల విషయంలో కూడా వాస్తు నియమాలను పాటిస్తారు. వాస్తు ప్రకారం ఇంట్లో కొన్ని వస్తువులను ఉంచడం చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. వీటిలో గుడ్లగూబ విగ్రహం ఒకటి. వాస్తవానికి, వాస్తు నియమాల ప్రకారం వస్తువులను ఉంచడం వల్ల ఇంట్లో సానుకూల శక్తి వస్తుంది. వాస్తు అనేది ఏదైనా ప్రదేశంలోని వివిధ అంశాలను నియంత్రించడంలో సహాయపడే శాస్త్రం. వాస్తు శాస్త్రంలో ప్రతి విషయానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇంట్లో, ఆఫీసులో పెట్టుకునే ప్రతి వస్తువు ఆ ఇంటిలో నివసించే వ్యక్తుల జీవితంపై సానుకూల లేదా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. అటువంటి పరిస్థితిలో గుడ్లగూబ విగ్రహాన్ని ఇంట్లో ఉంచడానికి నియమాలు ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం.. గుడ్లగూబ విగ్రహం ప్రాముఖ్యత: పక్షుల్లో ఒకటి గుడ్లగూబ. అనేక సంస్కృతులలో గుడ్లగూబను పవిత్రమైన పక్షిగా పరిగణిస్తారు. ఈ పక్షిని లక్ష్మీదేవి వాహనంగా పరిగణిస్తారు. గుడ్లగూబ జ్ఞానానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. . అయితే వాస్తు శాస్త్రం ప్రకారం గుడ్లగూబ విగ్రహాన్ని ఇంట్లో లేదా ఆఫీసులో ఉంచుకోవడానికి కొన్ని ప్రత్యేక నియమాలు ఉన్నాయి. ఆఫీస్‌లో గుడ్లగూబ విగ్రహాన్ని ఉంచడానికి నియమాలు: ఆఫీస్‌లో గుడ్లగూబ విగ్రహాని లేదా చిత్ర పటాన్ని ఉంచడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. వాస్తు శాస్త్రం ప్రకారం గుడ్లగూబ విగ్రహాన్ని కార్యాలయంలో ఉంచడం వల్ల లక్ష్మీ దేవి అనుగ్రహం లభిస్తుంది. ఇది కార్యాలయంలో సానుకూల శక్తి ప్రవాహాన్ని కూడా పెంచుతుంది. వాస్తు శాస్త్రం ప్రకారం వ్యాపార సంబంధిత విషయాల్లో శుభాలు జరగాలంటే గుడ్లగూబను ఆఫీసులో ఉంచండి. మీకు కావాలంటే కౌంటర్ దగ్గర గుడ్లగూబ ఫోటో లేదా విగ్రహాన్ని ఉంచుకోవచ్చు. ఇంట్లో గుడ్లగూబ విగ్రహాన్ని ఉంచడానికి నియమాలు: వాస్తు శాస్త్రం ప్రకారం ఇంట్లో గుడ్లగూబ విగ్రహం లేదా ఫోటో ఉంచడానికి పూజ గది లేదా స్టడీ రూమ్ సరైన స్థలం. గుడ్లగూబ చిత్రాన్ని ఇక్కడ ఉంచడం వల్ల ఇంట్లో సానుకూల భావన ఏర్పడుతుంది. అలాగే చెడు దృష్టికి దూరంగా ఉంటుంది. గుడ్లగూబ చిత్రాన్ని పెట్టడం వల్ల ఇంట్లో ఆనందం, శ్రేయస్సు వస్తుంది. గుడ్లగూబ తాను కూర్చున్న చోట నుంచో ప్రతి మూలను చూడగలిగే ప్రదేశంలో చాలా మంది గుడ్లగూబను ఉంచుతారు. గుడ్లగూబ దృష్టి తలుపు వైపు ఉంటే అది శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇంట్లో లేదా కార్యాలయంలో ఎప్పుడూ గుడ్లగూబను మీ కుడి వైపున ఉంచుకోవాలని గుర్తుంచుకోండి. ఇలా చేయడం వల్ల చేపట్టిన పనుల్లో వచ్చే అడ్డంకులు అన్నీ తొలగిపోతాయి. అలాగే ఆర్థిక పరిస్థితి కూడా బాగుంటుంది.

# మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

## కృషితో నాస్తి దుర్భిక్షానికి చిరంజీవి నిలువెత్తు నిదర్శనం:జయ కుమార్ గుప్తా




**కూకట్ పల్లి, ఆగస్ట్ 22 (వార్తాప్రభ):**కూకట్ పల్లి జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయ కుమార్ గుప్తా కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జయకుమార్ గుప్తా మాట్లాడుతూ కృషితో నాస్తి దుర్భిక్షం అనే పదానికి చిరంజీవి నిలువెత్తు నిదర్శనం అన్నారు. చలనచిత్రంతో పాటుగా ప్రతి రంగంలో తనను అభిమానించే అభిమానుల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతూనే ఉంది. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది స్వయం శక్తి ,స్వయం ఉపాధితో రాణిస్తున్నారు . రానున్న రోజుల్లో ప్రేక్షకులకు ఆనందం పంచే చిత్రాలతో పాటుగా సందేశాత్మక చిత్రాల్లో నటించాలంటూ జయ కుమార్ తన ఆకాంక్షను తెలియజేశారు. కార్యక్రమంలో మెగా ఫాన్స్ కోహీర్ నాగరాజు యాదవ్ , బాలగోని నరసింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా రెండో సీబీఎస్సీ 10 వ తరగతి గణిత పరీక్ష



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 22(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి మున్సిపాలిటీ పరిధి లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం నాడు బేసులైన్ ఏస్మెంట్ 10వ తరగతి విద్యార్థినులకు సీబీఎస్సీ టాబ్ ఆధారిత గణిత పరీక్ష విజయవంతంగా నిర్వహిఁచారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గా సిట్టింగ్ స్క్వాడ్ కే సంతోష్ కుమార్ పర్యవేక్షణ లో మొత్తం 174 మంది విద్యార్థునులు పరీక్ష కు హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత విద్యార్థులలో అభ్యాసనా సామర్థ్యాలను పరీక్ష చేయడానికి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,




మండల కేంద్రంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను గురువారం అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవమానాలను స్వీకరించి స్వయంకృషితో ఎదిగారని మెగాస్టార్.. చిరంజీవి సినీ ప్రయాణం..ఎంతో మందికి స్ఫూర్తి అన్నారు మెగాస్టార్ చిరంజీవి. తెలుగు ప్రజలకు అన్నయ్యగా మారిన చిరు అభిమానుల కోసం ఎప్పుడూ ముందుంటారు. కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసే ఆపద్బాంధవుడు అన్నారు1978లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన చిరు. బ్లడ్ బ్యాంకు ద్వారా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని . ఎన్నో సవాళ్లను, విమర్శలను, అవమానాలను ఎదుర్కొన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గుని భద్రరావు సహార కాశయ్య కొప్పుల నరసింహారావు దండు సురేష్ భాను తదితరులు పాల్గొన్నారు

# నామినేటెడ్ పదవులకు భారీ బ్రేక్...క్యాడర్ ఆశలకు చెక్ !

**అమరావతి ఆగస్ట్ 22 (వార్తాప్రభ):**ఏపీలో శ్రావణ మాసం మంచి ముహూర్తం అని ఊరించిన నామినేటెడ్ పదవులు ఇపుడు అందని పండు అయ్యాయని ప్రచారం సాగుతోంది. నామినేటెడ్ పదవులు అదిగో ఇదిగో అన్న వార్తలు అన్నీ గాలిలోకి కొట్టుకుపోగా పూర్తి స్థాయిలో పదవుల పందేరం వాయిదా పడింది అని అంటున్నారు. శ్రావణ మాసం కాకుండా మరి ఎపుడు అంటే వచ్చేది భాద్రపద మాసం. మంచిది కాదు పైగా శూన్య మాసం.దాంతో ఆశ్వీయజ మాసానికి ఈ పదవుల పందేరం వాయిదా పడింది అని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీంతో నామినేటెడ్ పదవులతో ఎంచక్క కుర్చీ ఎక్కవచ్చు అని ఆశించిన వారికి తీరని ఆశాభంగమే కలుగుతోంది అని అంటున్నారు. శ్రావణ మాసంలో అపుడే సగం రోజులు పైగా గడచిపోయాయి. ఇప్పటికి అనేక డేట్లు ప్రచారంలోకి వచ్చాయి కానీ అవన్నీ ఉత్తవని తేలిపోయింది.మరో వైపు చూస్తే ఫలానా వారికి ఫలనా పదవి అని సోషల్ మీడియాలో మెయిన్ స్ట్రీమ్ మీడియాలో చక్కర్లు కొట్టిన వార్తలు కూడా ఈ రోజుకు అవాస్తవం అనే తేలిపోయింది అని అంటున్నారు. ఆశావహులు ఎక్కువగా ఉండడంతో పాటు పదవుల పంపిణీ చేసినా ఖజానా ఖాళీగా ఉండడంతో నిధులకు చూసుకోవాల్సి వస్తుంది అన్న ఆలోచనలు కూటమి పెద్దలలఒ ఉన్నాయని అంటున్నారుఒక వైపు సంక్షేమ పథకాలకు నిధులు లేవని చెబుతూ మరో వైపు నామినేటెడ్ పదవుల పేరుతో ఖజానాకు భారం పెట్టడం వల్ల జనాలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని భావించి కూడా వాయిదా వైపు మొగ్గారని అంటున్నారు. అయినా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నది కంపల్సరీ కాదు అన్న మాట కూడా ఉంది.అన్ని విధాలుగా చూసుకుని నెమ్మదిగా భర్తీ చేయవచ్చు అని కూడా ఆలోచిస్తున్నారుట. ఇంకా ప్రభుత్వం కుదురుకోలేదని కొంత వెసులుబాటు తీసుకుని పదవులు దశల వారీగా భర్తీ చేయడం అన్న అలోచన కూడా ఉంది అని అంటున్నారు.ఇంకో వైపు చూస్తే కూటమిలో ఈ నామినేటెడ్ పదవుల పంపిణీ లెక్క తెగలేదని అంటున్నారు. కూటమిలో టీడీపీ పెద్ద పార్టీ. ఆ పార్టీలోనే ఎక్కువ మంది త్యాగరాజులు ఉన్నారని వారికే ఎక్కువ పదవులు కావాలని ఒక డిమాండ్ వచ్చిందంట. అయితే మిత్రులకు కూడా ముప్పయి శాతం దాకా పదవులు ఇవ్వడానికి ప్రయత్నం జరిగింది.దాంతోనే తమ్ముళ్ల మధ్య తకరారు మొదలైంది అని అంటున్నారు.ఇంతలా గందరగోళంతో గలాటాతో పదవులను భర్తీ చేయడం అవసరమా అన్న చర్చతోనే వాయిదా పద్ధతి ఎంచుకున్నారు అని అంటున్నారు.

# నాడు పట్టాలు ఇచ్చారు.... అభివృద్ధి మరిచారు



విస్సన్నపేట,ఆగష్టు 22 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో వందలాది మందికి జగనన్న కాలనీల పేరున సెంటునర్ర స్థలాన్ని అందించడం జరిగింది. సంవత్సరాల తరబడి మౌలిక వసతులు కల్పించకపోవడం తో ప్రజల విసిగి వేసారి పోయారు అని చెప్పాలి. వందలాది కరెంటు స్తంభాలతో పాటు అంతకుముందే ఆ భూములలో తుమ్మ చెట్లు అంతకు మించిన సంఖ్యతో తుమ్మ చెట్లు వనం వలె పెరిగిపోవడం జరిగింది. ప్రస్తుతం ఆ ప్రాంతం లబ్ధిదారులకు ఏమాత్రం ఉపయోగపడకపోయినా ఆయకట్టు రైతులకు మాత్రం రహదారిగా సౌకర్యవంతంగా ఉన్నట్లు రైతులు తెలియజేస్తున్నారు. అప్పటి రెవిన్యూ అధికారి ఉత్తరం దిక్కున ఉన్న రైతులకు కొంత స్థలాన్ని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేస్తే రహదారుల లింకు చేస్తూ అభివృద్ధి చెందిన ప్లాట్లను కొన్ని ఇచ్చేందుకు సంధి జరిగినట్టు తెలుస్తోంది. కానీ రెవెన్యూ అధికారుల బదిలీ కావడంతో ఆ సంధి వడంబడిక తర్వాత వచ్చిన అధికారులు నీళ్ల వదిలినట్టుగా వినిపిస్తుంది .ఎన్డీఏ ప్రభుత్వ సారధ్యంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులైన పేద కుటుంబానికి మూడు సెంట్ల స్థలం తో పాటు రుణం కూడా నాలుగు లక్షల వరకు కేంద్ర ప్రభుత్వ అనుసంధానంతో అందే అవకాశం ఉన్నదని సోషల్ మీడియాలో వార్తలు రావడంతో గత ప్రభుత్వ హయాంలో లబ్ధి పొందిన వారు ముందుకు పోతే నుయ్యి వెనకకు పోతే గొయ్యి అన్న చందంగా ప్రభుత్వ పరంగా జగనన్న కాలనీలను ఎన్టీఆర్ కాలనీగా మార్చి మూడు సెంటుల స్థలాలుగా మార్పు చేస్తారా అని ఎదురుచూస్తున్నట్లు కొందరు అనుకుంటున్నారు. ఏది ఏమైనా కాలనీకి ఏ పేరు పెట్టిన ప్రస్తుత పరిస్థితులలో సొంత ఇంటి కలల సహకారం కొరకు ఎదురుచూస్తున్న పేద ఇంటి ఆడపడుచులకు అతి త్వరలో మంచి రోజులు రావాలని కోరుకుందాం.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ కాలేజీలలో ఒకసారి మోగిన సమ్మె సైరన్

- మూడేళ్లుగా చెల్లించని పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ పై నిరసించిన శానిటేషన్ సిబ్బంది.
- కోటిన్నరకి పైగా కార్మికుల జీతాల్లోంచి మినహాయించిన సొమ్మును ఖాతాల్లోకి జమ చేయని కాంట్రాక్టర్.
- అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు
- రేపటి నుండి నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరు.
- సెప్టెంబర్ 4 నుండి నిరవధిక సమ్మె



మచిలీపట్నం,ఆగష్టు 22 (వార్తాప్రభ) : అపరిష్కృతంగా ఉన్న పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సమస్యలని నిరసిస్తూ శానిటేషన్ సిబ్బంది సమ్మె శంఖం పూరించారు. మచిలీపట్నం గవర్నమెంట్ ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది, ప్రభుత్వ మెడికల్ కళాశాల శానిటేషన్ సిబ్బంది తమ పీఎఫ్, ఈఎస్ఐ నిధుల కైంకర్యాన్ని నిరసిస్తూ సమ్మె బాట పట్టారు. అందులో భాగంగా అఖిల భారతీయ సఫాయి మ–జ్దూర్ కాంగ్రెస్ యూనియన్ తరపున జి జి హెచ్ మెడికల్ సూపర్నెంట్ మరియు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి కి గురువారం సమ్మె నోటీసులు అందజేశారు. మూడేళ్లుగా సదరు శానిటేషన్ కాంట్రాక్టర్ అయిన ఫస్ట్ ఆబ్జెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫస్ట్ ఆబ్జెక్ట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం తమ జీతాలనుండి మినహాయించిన 1.5 కోట్లుకి పైగా సొమ్ముని కార్మికుల ఖాతాల్లోకి జమ చేయకుండా ఘరానా మోసానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 4వ తారీఖు వరకు సమ్మె నోటీసు గడువు 14 రోజులు ఉంటుందని, ఈలోగా తమ సమస్యలు పరిష్కారం జరగాలని అలా కాని పక్షంలో సెప్టెంబర్ 4వ తేదీ నుండి గవర్నమెంట్ హాస్పిటల్,మెడికల్ కాలేజ్ శానిటేషన్ సిబ్బంది నిరవధిక సమ్మెకు ఉపక్రమిస్తారని తెలియజేశారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ నాలుగో తారీఖు లోపునే కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కారం అయ్యేలా తాను చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కుంపటి జయాకర్ బాబు, మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ బ్రాంచ్ ప్రెసిడెంట్ టీ.దుర్గ భవాని, మెడికల్ కాలేజ్ బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం నీరజ, యూనియన్ లీడర్లు అపర్ణ,రమణ , వి.లక్ష్మి లు పాల్గొన్నారు.

# రేపు దావోజీ పాలెం లో ఉచిత వైద్య శిబిరం



పెడన,ఆగష్టు 22 (వార్తాప్రభ) : ఈనెల 24వ తేదీన కృష్ణాజిల్లా పెడన మండలం దావోజి పాలెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ప్రముఖ రైతు దివంగత మాజీ శాసనసభ్యులు కాగిత వెంకటరావుస్నేహితుడు కొమ్మ స్వాములు ధనలక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు వారి స్మారకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. ప్రధానంగా దంత వైద్యం తో పాటు సాధారణ రుగ్మతలకు కూడా ఈ శిబిరం లో పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందించనున్నారు. మచిలీపట్నంలోని నక్షత్ర దంత వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ బాల సాయి తేజ తో పాటు మరికొంతమంది వైద్యులు ఈ శిబిరంలో పాల్గొననున్నారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డా.కొమ్మ బ్రహ్మారావు కోరారు.

# పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమాలకు నిత్యావసర సరుకులు పంపిణీ మరియు ఆర్థిక చేయూత




హనుమాన్ జంక్షన్,ఆగష్టు 22 (వార్తాప్రభ) : హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు యనమదల రమేష్ కుమార్తె శ్రీమతి శ్రీ నాగ పవిత్ర పుట్టినరోజు సందర్భంగా హనుమాన్ జంక్షన్ లోని ఆశా జ్యోతి హ్యాండి క్యాపిడ్ వెల్ ఫేర్ సొసైటీ వారికి నిత్యావసర సరుకులు అందజేసి, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసారు. అనంతరం ఏపూరు లోని ఆదిత్య బదిరుల పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పాఠశాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఐదువేలు ఆర్థికసాయం అందజేశారు.

# కంకిపాడులో మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు




కంకిపాడు,ఆగష్టు 22 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన కంకిపాడులోని విజయలక్ష్మి థియేటర్ వద్ద మెగాస్టార్ చిరంజీవి అభిమానులు కాపు సంఘం ప్రతినిధులు. పద్మ విభూషణ్, డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ కేక్ కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, ఏనుగు జయప్రకాష్, పచ్చిపాల రాజా,కొండ నాగేశ్వరరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారంపూడి హయాంలో అక్రమాలకు అడ్డాగా కాకినాడ పోర్టు

- అక్రమాలు ఆపేందుకు మరిన్ని చెక్ పోస్టులు
- రాష్ట్రంలో రానున్న కాలంలో ప్రజారంజక పాలన
- రూరల్ ఎమ్మెల్యే పంతం




కాకినాడ, ఆగష్టు 22 (వార్తాప్రభ) : గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమాలకు అడ్డాగా కాకినాడ పోర్టును మార్చారని ఇప్పుడు వాటిని అరికట్టేందుకు చెక్ పోస్టు ఏర్పాటు చేస్తే కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఉలికిపడి బహిరంగ లేఖను రాయడం ఏమిటంటూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ప్రశ్నించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టులో పేదలు తినే బియ్యంతో పాటు గంజాయి ఇతర అక్రమ ఎగుమతులకు కేంద్రంగా మార్చారని ఆయన చెప్పారు. తమ కూటమి ప్రభుత్వ హయాంలో వాటిని అరికట్టేందుకు ఇంకా చెక్ పోస్టుఏర్పాటు చేసి పోర్టుకి పేరు ప్రఖ్యాతులు తీసుకురానున్నట్లు నానాజీ పేర్కొన్నారు.కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి రెండు రోజుల క్రితం కాకినాడ పోర్టులో అక్రమాలు జరుగుతున్నాయంటూ లేఖ విడుదల చేయడం హాస్యాస్పదమన్నారు. ద్వారంపూడి అక్రమాలకు పోర్టును కేంద్రంగా చేసుకున్న సంగతిని గుర్తు చేశారు. తనకు ఎటువంటి వ్యాపారాలు లేవని చెప్తున్న ద్వారంపూడి తండ్రి పౌరసరఫరాల శాఖ చైర్మన్, తమ్ముడు రాష్ట్ర మిల్లర్స్ సంఘానికి అధ్యక్షుడుగా ఎందుకు కొనసాగారని ప్రశ్నించారు. బియ్యం అక్రమాలు చేసే వారు కాకపోతే ఎందుకు ఆ పదవులను పట్టుకొని వేలాడారని ప్రశ్నించారు. గత నెలలో పోర్టు గొడౌన్లలో దొంగ బియ్యం పట్టుకుంటే అవి మావి కావని ఎందుకు ద్వారంపూడి చెప్పలేకపోతున్నారని ద్వారంపూడిని నానాజీ ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో అన్ని రకాల దొంగ వ్యాపారాలు ద్వారంపూడి అతని అనుచరులే చేసి పోర్టుకు మచ్చ తెచ్చారన్నారు.వీరికి అప్పటి రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సహకరించినట్లుగా చెప్పారు. ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ముద్రగడ పద్మనాభం రెడ్డి మాదిరిగా లేఖలను విడుదల చేయకుండా నేరుగా ప్రజల్లోకి వచ్చి చెప్పాలని డిమాండు చేశారు. ద్వారంపూడి అనుకున్న రీతిలో పనులు చేయమని తాము అనుకున్న ప్రజా రంజక పాలన సాగుతుందంటూ చెప్పారు. కాకినాడ రూరల్ మండలంలో అక్రమ లే అవుట్లకు గత ప్రభుత్వం అవకాశం కల్పించిందని తాము వాటిని తొలగింపు చర్యలు చేశామన్నారు. తాము కాకినాడను మహానగరం చేయాలని ఉద్దేశంతో లే అవుట్లను సరి చేస్తున్నట్లు చెప్పారు.అలాగే కాకినాడ రూరల్ మండలంలో కొన్ని గ్రామాలు కాకినాడ నగర పాలక సంస్థలో విలీనం చేయాలని ప్రజాసంఘాలు తెలియజేస్తున్నాయని,ఈ సమస్య పరిష్కారంపై ఆయా గ్రామాల ప్రజలు గ్రామ సభలు నిర్వహించుకుని తెలియజేయాలని చెప్పామన్నారు.వారు కోరితేనే కాకినాడ నగర పాలక సంస్థలో విలీనం చేస్తామని చెప్పారు.వారికి మాత్రం అవసరమైన తాగునీరు, విద్యుత్, రోడ్లు అందివ్వ డమే లక్ష్యంగా పెట్టుకున్నామని పంతం తెలిపారు.విలీనం గ్రామసభలలో ప్రజలు ఇష్టమైతేనే చేయాలని తాను చెబుతానని నానాజీ చెప్తానన్నారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ కొమరగిరిలో పేదలకు ఇచ్చిన స్థలాలను మెరక చేసే విషయంలో నాలుగు అడుగుల మేర ఎత్తు చేసి మట్టితో కప్పానంటూ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి బిల్లులు చేసుకుని అవినీతికి పాల్పడ్డారన్నారు. అక్కడ ఒక అడుగు మాత్రమే ఎత్తు చేసినట్లు దాసు చెప్పారు. అలాగే నీటి పంపు సెట్లు కొనుగోలులో కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అధిక ధరలకు చెల్లించి మోటర్లు కొనుగోలు చేశారని ఇతనిపై కూడా విచారణ చేయాలని ప్రభుత్వాన్ని కోరతామన్నారు.ద్వారంపూడి, కన్నబాబులను రోడ్డుపై నడిపించే రోజు త్వరలోనే వస్తుందని దాసు చెప్పారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు రామదేవు సీతయ్య దొర,మామిడాల వెంకటేష్, కరెడ్ల గోవిందరాజు, తుమ్మలపల్లి వాసు, పాలిక రమణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ పోతర్ల వారి వివాహ మహోత్సవం..

- పాల్గొన్న రాష్ట్ర ప్రముఖులు మరియు జై బీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్





హైదరాబాద్,ఆగష్టు 22 (వార్తాప్రభ) : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్ ద్వితీయ పుత్రుడు శరత్ కుమార్ యాదవ్ మరియు రమ్య యాదవ్ తో జరిగిన వివాహ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర జై బీసీ ఐక్యవేదికఅధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి చల్లగా ఆయురారోగ్యాలతో నూరేళ్లు కాపురం చేసి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని, తల్లిదండ్రులకు పెద్దలకు గౌరవిస్తూ, ఆచారాలు పాటిస్తూ మర్యాదపూర్వకంగా ఉన్నతంగా జీవించాలని కోరారు. అమ్మాయి తల్లి తండ్రులుజె.మాధవీ, శ్రీ జె.రమేశయాదవ్, శ్రీమతి పోతర్ల కళావతి, శ్రీ పోతర్ల అంబయ్య యాదవ్ మరియు. బేరి రామచంద్ర యాదవ్ తో పాటు షాద్ నగర్ ఎమ్మెల్యే ఆంజయ్య యాదవ్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ హోంమినిస్టర్ ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, భేరి ఆంజనేయులు యాదవ్, ప్రసాద్ యాదవ్ బిల్డర్, అప్పారెడ్డిగూడెం దాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, రఘు రామ్,, యాదవ్, తుమ్మల నరసింహ యాదవ్, తుమ్మల జగన్ యాదవ్, దర్గా చిన్న పైల్వాన్ గౌడ్, కొండ విజయ్ హోప్ ఫౌండేషన్ చేరమెను,పొతరల శ్రీనివాసు యాదవ్,మరియు పెద్దలు, యాదవ సమాజం,బంధు వర్గం, మిత్రులు, రాజకీయ నాయకులు, అభిమానులు,అంగ రంగ వైభవంగా జరిగిన పెళ్లిలో పాల్గొని ఆశీర్వదించి చల్లగా బ్రతకాలని,భోజన తాంబూలం లు స్వీకరించి వధూవరులను దీవించారు.బాజా బజంతి లతో ఆకాశం అంతా పందిరి వేసి, పెళ్లి అమోఘం గా చూడ ముచ్చటగా వివాహ వేడుక జరిగింది.భోజనాల ఏర్పాటు మరపు రా నీ విధంగా అమ్మా యి, అబ్బాయి తల్లితండ్రులు వంట కాలు ఎన్నోరకాల చేసుకుని పెళ్లి జరిపించారు.


# గంజాయి,మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి - సి.ఐ మురళీకృష్ణ




కంకిపాడు,ఆగష్టు 22 (వార్తాప్రభ) : కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదేశాల మేరకు గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాస్ రావు పర్యవేక్ష ణలో కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె .మురళీకృష్ణ మరియు కంకిపాడు ఎస్ఐ డి. సందీప్ గురువారం కుందేరు, కోలవెన్ను గ్రామాల ప్రధాని కూడలిలో కంకిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు గంజాయి మరియు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన నడవడిక కలిగి ఉండాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు పాటించాలని, ఎటువంటి చెడు నడత కలిగి ఉండకుండా డ్రగ్స్ మరియు గంజాయి మత్తుపదార్థాలు వంటి వాటికి బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గంజాయి మత్తు పదార్థాలు వల్ల యువత నాశనం కాకుండా ఉండటం కోసం కృష్ణాజిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి రవాణా చేసేవారిని గంజాయి మత్తు పదార్థాలు సేవించే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఇవ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వాటి ద్వారా పర్యవేక్షణ మరింత పెంచుతామన్నారు. అనవసరమైన కేసుల్లో ఇరుక్కుని జీవితాల్ని నాశనం చేసుకోవద్దని యువతను ఉద్దేశించి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

- మైలవరంలో మంత్రి పార్థసారథి ని కలిసి వినతిపత్రం అందజేసిన ఏపిఎంపిఏ ఎన్టీఆర్ జిల్లా నాయకులు



మైలవరం,ఆగష్టు 22 (వార్తాప్రభ) : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు, గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథికి మైలవరం ప్రెస్ క్లబ్, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపిఎంపిఏ) ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు వినతిపత్రం అందజేశారు. స్థానిక శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తో కలిసి మైలవరం గ్రామ శివారు పూరగుట్ట లేఅవుట్ ను గురువారం పరిశీలించేందు కు వచ్చిన మంత్రి పార్థసారథి ని ఏపిఎంపిఏ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, మైలవరం ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు కలిశారు. ప్రింట్ మరియు ఎలక్ట్రాన్ మీడియాలో జర్నలిస్టుల వృత్తిని కొనసాగిస్తున్నామనీ,ప్రస్తుతం జర్నలిస్ట్ ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందనీ,సంస్థల నుంచి జీతాలు లేక కనీసం పిల్లలకు స్కూల్ ఫీజు, ఇంటి అద్దె కూడా కట్టలేని పరిస్థితిలో జీవనం సాగిస్తున్నామన్నారు ప్రభుత్వాలు ఎన్ని మారినా జర్నలిస్టుల తలరాతలు మాత్రం మారడంలేదన్నా రు.జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలో 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని జర్నలిస్టుగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి పెన్షన సౌకర్యం కల్పించాలని,భీమా సౌకర్యం 20 లక్షలు రూపాయలకు పెంచాలని, జర్నలిస్టుల హెల్త్ స్కీం 2 లక్షల రూపాయల నుంచి 5 లక్షల రూపాయలకు పెంచాలని, అదేవిధంగా ఎన్నో ఏళ్ల నుంచి జర్నలిస్టుల చిరకాల స్వప్నంగా మిగిలిపోయిన ఇళ్ల స్థలాల సమ–స్యను వెంటనే పరిష్కరించి అందరికీ న్యాయం చేయాలని కోరారు.వినతిపత్రం అందజే సినవారిలో ఏపిఎంపిఏ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య, గుంజి నాగరాజు,అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వీసం సురేష్,పల్లా వెంకటరత్నం,ఉయ్యూరు వెంకట్, టి.తిమోతి,దుర్గా నాగేంద్ర తదితరులు ఉన్నారు.

# శ్రీసిటీ-ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ పరిశ్రమ వితరణ..

- గొల్లవారిపాలెంలో నూతన అంగన్వాడీ భవనం ప్రారంభం





శ్రీసిటీ,ఆగష్టు 22 (వార్తాప్రభ) : శ్రీసిటీ పరిధిలోని గొల్లవారిపాలెం గ్రామంలో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా పరిశ్రమ ఎండీ హాజీమే కజోకా గురువారం ప్రారంభించారు. శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని జపాన్కు చెందిన ఆటోమొబైల్ పరికరాల తయారీ సంస్థ ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం ద్వారా రూ.35 లక్షల ఖర్చుతో దీనిని నిర్మించారు. భవనంతో పాటు మరుగుదొడ్లు, ప్రహరీ గోడ, ఫర్నిచర్, టివి, ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ఇందుకు అవసరమైన భూమిని శ్రీసిటీ విరాళంగా అందచేసింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ అసిస్టెంట్ మేనేజింగ్ డైరెక్టర్ తకావో ఇకరాషి, సీనియర్ ఎగ్జిక్యూటివ్లు సంజయ్ ఆనంద్, మల్లేశ్వరన్, సాయి కృష్ణ, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్, సెక్యూరిటీ ప్రతినిధి వై.రమేష్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ గ్రామ సర్పంచ్ పార్వతి సన్యాసయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాజీమే కజోకా మాట్లాడుతూ, ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా వైద్య సంస్థల మౌళిక సదుపాయాలను మెరుగుపరచడంలో సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించారు. మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ చొరవను అభినందించారు. ఈ చొరవ ఇతర పరిశ్రమలకు స్ఫూర్తిదాయకంగా మారి, వారు కూడా ఈ తరహా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు దోహద పడుతాయన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. కాగా గతంలోను ఇన్స్ట్రుమెంట్స్ సంస్థ తన సీఎస్సార్ కార్యక్రమాల ద్వారా సత్యవేడులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు 26 లక్షల విలువైన అంబులెన్స్ ఏర్పాటు, రూ. 8.5 లక్షలతో తడ జెడ్పి హైస్కూల్లో టాయిలెట్ బ్లాకుల నిర్మాణం చేపట్టింది.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

- భారీ కేక్ ను కట్ చేసిన అభిమానులు




కోడూరు, ఆగష్టు 22 (వార్తాప్రభ) : పద్మ విభూషణ్, డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను లింగారెడ్డి పాలెం ప్రధాన సెంటర్లో అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు కాల్చి, మిఠాయిలు పంచారు, పెద్ద సంఖ్యలో అభిమానులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

# స్వయంకృషితో ఎదిగి పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచిన వ్యక్తి చిరంజీవి



కోడూరు, ఆగష్టు 22 (వార్తాప్రభ) : స్వయంకృషితో ఎదిగి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి అని కోడూరు మండల మాజీ జడ్పిటిసి బండే శ్రీనివాసరావు అన్నారు. పద్మ విభూషణ్, డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా గురువారం కోడూరు ప్రధాన సెంటర్లో జనసేన, తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జన్మదిన వేడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రెపెద్ద సంఖ్యలో జనసేన, టిడిపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మెగాస్టార్ అభిమానులు, పాల్గొన్నారు.

# మనమందరం ప్రజలకు సేవకులమే - ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్



విస్సన్నపేట,ఆగష్టు 22 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని తెల్లదేవరపల్లి వైద్యశాలలో జరిగిన సమావేశంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలలో విజయం సాధించి మెరుగైన శిక్షణ పొంది ఉద్యోగాలు పొందిన మీరైనా ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకున్న ప్రజాప్రతినిధులైన మేమైనా ప్రజలకు సేవకులమే అని చెప్పారు. అంటు రోగాలు ప్రబలకుండా మనమందరం అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి, పుట్రెల సర్పంచ్ స్వాతి ,మండల వైద్యాధికారి కె ఎస్ ఆర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పూరగుట్టలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం - మంత్రి కొలుసు పార్థసారథి

● మంత్రి తో కలసి పూరగుట్ట లేఅవుట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు







**మైలవరం,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** పూరగుట్టలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.మైలవరం గ్రామ శివారు పూరగుట్ట లేఅవుట్ ను మంత్రి కొలుసు పార్థసారథి, ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ నివాసం ఉంటున్న లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నా రు.రహదారులు, మంచి నీరు తదితర మౌలిక సదుపాయాలు లేక ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పూరగుట్ట లేఅవుట్ లో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ కింద నిధులు కేటాయించి రహదారి అభివృద్ధి చేస్తామన్నారు. రహదారులు అభివృద్ధి చెందితే ఇంకా ఎక్కువ మంది లబ్దిదారులు గృహనిర్మాణాలు పూర్తి చేస్తారన్నారు.ఇళ్ళు కట్టుకునే వారికి ఆన్ లైన్, బిల్లుల చెల్లింపు ప్రక్రియ విధానాలను సరళీకృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.బేస్ మెంట్ లెవల్ పూర్తి అయిన తరువాత పిల్లర్లపై స్లాబ్ వేసుకుంటే బిల్లు చెల్లించే అంశంపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.కొందరు లబ్దిదారులు తాపీమేస్త్రీల మాటలు విని, ఇంటి నిర్మాణానికి హెవీ డిజైన్లు వాడుతున్నారని, దీనివల్ల ఖర్చు పెరుగుతుందన్నారు.ఎకానమీ డిజైన్లో ఇళ్ళు కట్టుకునే విధంగా లబ్దిదారులను ప్రోత్సహించా లన్నారు.ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పూరగుట్టలో బోర్లు, రహదారుల అభివృద్ధి, జంగిల్ క్లియరెన్స్,తదితర మౌలిక సదుపాయా లను కల్పిస్తామని పేర్కొన్నారు.పెండింగ్ బిల్లుల ను కూడా వెంటనే చెల్లిస్తారని తెలియజేశారు. గతంలో ఇల్లు మంజూరైన వారు మార్చి లోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.లేకుంటే వారికి మళ్ళీ భవిష్యత్తులో పక్కాగృహాలు మంజూరు కావన్నారు.మైలవరం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసి, ఇక్కడి సమస్యలపై స్పందించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి కొలుసు పార్థసారధి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహాకూటమి నాయకు లు, రెవిన్యూ,హౌసింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు కందుల రవి ఆధ్వర్యంలో చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు

● పేద వికలాంగురాలికి ఆర్థిక సహాయం సహాయం అందజేసిన అభిమానులు..



**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీ శంకరపురం లోని అద్దేపల్లి కాంప్లెక్స్ లో జనసేన పార్టీ నాయకులు కందుల రవి ఆధ్వర్యంలో చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న అభిమానులతో కలిసి చిరంజీవి పుట్టినరోజు కేక్ ను రవి కట్ చేశారు. అనంతరం పేద వికలాంగురాలికి నగదు సహాయాన్ని అందజేసిన రవి.. ఉపాధి నిమిత్తం కంప్యూటర్ ఉచితంగా అందచేస్తానని ప్రకటించారు. పద్మ విభూషణ్ మా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను పండగ వాతావరణం లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని రవి హర్షం వ్యక్తం చేశారు. చిరంజీవి కుటుంబంలో ఒకవైపు తమ్ముడు ప్రజల మద్దతుతో ఏపీ డిప్యూటీ సీఎం అయితే, మరోవైపు కుమారుడు గ్లోబల్ స్టార్ గా ఎదిగాడని.. ఇలా కుటుంబంలో ప్రతి ఒక్కరు తమ రంగాల్లో విజయవంతంగా ముందు కెళుతుండడంతో, చిరంజీవి సినీ రంగంలో ఎంత విజయవంతం అయ్యారో. కుటుంబ పరంగా కూడా సక్సెస్ అయ్యి సంతృప్తిగా ఉన్నారని ఈ సందర్భంగా రవి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు



**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ పండ్ల వర్తక సంఘం మరియు జనసేన పార్టీ నాయకులు కొయిలాపు రాము ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పార్క్ రోడ్ లోని రైతు బజార్ వద్ద జరిగిన వేడుకల్లో అభిమాన సంఘ నాయకులు చిరంజీవి పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అనంతరం బాటసారులకు 5 వందల లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు. స్వయంకృషితో ఉన్నత స్థాయికి చేరిన చిరంజీవి.. మూలాలను మర్చిపోకుండా రక్తదానం, నేత్రదానాలను ప్రోత్సహిస్తూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్ అవార్డు పొందిన గొప్ప వ్యక్తి చిరంజీవి అని పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు ఎంఎంకె, జనసేన పార్టీ నాయకులు పంచకర్ల అమర్, కోన కేశవ్, కోటేశ్వర, కుప్పాల మహేష్, చిరంజీవి అభిమానులు మాజీ కౌన్సిలర్ మల్లిపూడి శ్రీనివాస చక్రవర్తి, గోవాడ చంటి తదితరులు పాల్గొన్నారు.

# వెన్ననపూడి పాఠశాలకు బీరువాను బహూకరించిన రోటరీ క్లబ్



**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆధ్వర్యాన నందివాడ మండలం వెన్ననపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రోటరీ సీనియర్ సభ్యులు అట్లూరి వెంకట రంగారావు 10వేల రూపాయల విలువైన ఇనుపబీరువా మరియు నోటు పుస్తకాలు పలకలను అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ పూర్వాధ్యక్షులు పర్వతనేని చంద్రశేఖరరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రంగారావు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. క్లబ్ అధ్యక్షులు టిఎన్ రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీ విరమణ చేసిన వెంకట రంగారావు విద్యయొక్క ప్రాధాన్యతను గుర్తించి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించడం అభినందనీయమన్నారు. కార్యదర్శి గుళ్లపల్లి కిరణ్ బాబు మాట్లాడుతూ స్వగ్రామంపై మమకారంతో ఆ గ్రామంలో గ్రామాభివృద్ధికి రోటరీ సీనియర్ సభ్యులు రంగారావు అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ పూర్వాధ్యక్షులు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, దాత ఏవి రంగారావు, పలువురు గ్రామపెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజేపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివాజీ పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** గురువారం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దొండపాటి శివాజీ పుట్టినరోజు సందర్భంగా గుడివాడలోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు ఆయనకు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ తో కేకు కట్ చేయించి, పార్టీ నాయకులు శాలువాలతో మరియు పుష్ప గుచ్ఛములతో ఆయనకు అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి కార్యక్రమాలు నిర్వహించడంలో శివాజీ పాత్ర అభినందనీయమని, ఆయన ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి నాయకుడిగా పార్టీలో ఎదుగుతున్న శివాజీ సేవలను గుర్తు చేసుకుంటూ మునుముందు భారతీయ జనతా పార్టీ మరియు నరేంద్ర మోడీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుత్తికొండ శ్రీరాజబాబు, యర్రపోతు అర్జున్, సూరే గాంధీ, అంగడాల సతీష్, వాసుపల్లి రాంప్రసాద్, చందు ఆంజనేయులు, కొత్త కిరణ్ కుమార్, సంగటి త్రినాథ్, మట్ట మోహన్, కేకేడి ప్రసాద్, ఫణి కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా జరిగిన శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు..



**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకటహర చతుర్దశి పర్వదిన వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు కపిలవాయి అశోక్ శాస్త్రి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం.. హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర చవితి రోజున శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈ.వో ప్రసాద్ తెలియజేశారు. సెప్టెంబర్ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్వామివారి నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయని ఈ సందర్భంగా ఈ.వో ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఉద్యోగి శ్రీనివాస్, సిబ్బంది నారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో మీకు తెలుసా...? అవగాహన కార్యక్రమం..



**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** స్థానిక బేతవోలు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో గ్రామంలో మీకు తెలుసా... ? జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మీటింగ్ మరియు ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా రిసోర్సు పర్సన్ పి. లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు లైంగికగా సంక్రమించే అంటువ్యాధి గురించి సమాచారాన్ని అందించేందుకు ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలలు పాటు నాకో నేతృత్వంలో మీకు తెలుసా... ? జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెంగ్ కార్యక్రమాని దేశ వ్యాప్తంగా నిర్వచించడం జరుగుతుంది, జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా జనాభాలో హెచ్ ఐ.వి మరియు సుఖవ్యాధులు గురించి పరిజ్ఞానం అవగాహన పెంపొందించడానికి సురక్షిత పద్ధతులు పాటించటానికి, హెచ్.ఐ.వి ఉన్న వారి పట్ల వివక్ష తగ్గించేందుకు ప్రజలలో అవగాహన కలిగించి తరువాత ఎక్కువ మంది పరీక్షలు చేసుకునేందుకు ముందుకు వచ్చేలా నాకో ఆదేశాల జారీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ బి. రాకేష్ మాట్లాడుతూ 2017 యాక్ట్ ప్రకారం హెచ్.ఐ.వి. సోకినవారిని ఎవరైనా చులకనగా చూడటం గాని హేళన చేయడం గాని చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి కాల్ చేయవచ్చు అని తేయజేసినారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఎం. (జి. సంధ్య రాణి) టీచర్స్ ఎంఎస్ఆర్ రాజేశ్వరరావు, సిఎస్విసిఎస్ బాబు, ఎం. సౌజన్య, ఎం. వెంకటకుమారి, బి. లహరి, పి. వేణుగోపాల్, వై. శ్రీనివాసరావు మరియు స్టూడెంట్స్ పాల్గొన్నారు.




పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు గుడివాడ జనసేన పార్టీ కార్యాలయంలో బూరగడ్డ శ్రీకాంత్ ఆదేశాల మేరకు జరపటం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, రూరల్ మండల అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :



గుడివాడ, ది నెక్స్ట్ దియేటర్ నందు చిరంజీవి జిల్లా యువత అధ్యక్షుడు మేకా మురళీ ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి, ప్రముఖ హీరో పద్మభూషణ్, డా॥ చిరంజీవి 70వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోకరకొండ బలరామ్ చిరంజీవి జన్మదిన కేక్‌ను కట్ చేసి అభిమానులకు అందజేసారు. ఈ కార్యక్రమములో దియేటర్ యాజమాని తుమ్మల రాము, చిరంజీవి ఫ్యాన్స్ నాయకులు కొయిలాపు రాము, నల్లగంచు రాంబాబు, పండ్రాజు సాంబశివరావు, అర్జా మోనాలిసా, పి. సుబ్రహ్మణ్యం (చంటి), ముళ్ళపూడి శ్రీనివాసచక్రవర్తి, గోవాడ చంటి, కోన కేశవ్, అద్దేపల్లి పురుషోత్తం, బోయిన చంటి తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :



ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపిఎంపిఏ ) ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ బాబు పుట్టినరోజు సందర్భంగా మైలవరంలో కేక్ కట్ చేపిస్తున్న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మరియు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్.

–మైలవరం,ఆగష్టు 22 (వార్తాప్రభ) :


**IN THE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE ; VIJAYAWADA**
I.A.No.105/2023
IN
O.S.No.36/2019
Between:
Parre Suresh Babu and another -----Petitioners/Plaintiffs
And
Velisala Pitchaiah (Died) and others ----Respondents/Defendants
To
1. Kona Parvathi, W/o.Tata Rao, Hindu, aged about 52 years, Properties, R/o.Door No.4-203/1 Kanuru Village, Penamaluru Mandal, Krishna District-520007. (Respondent No.5)
2. Katari Pulla Rao, S/o. Pitchaiah, Hindu, aged about 21 years, Student, R/O. Uppara Bazar, Narsapuram Village, Visannapeta Mandal, NTR District. (Respondent No.8)
Please take notice that the above named petitioners/ plaintiffs got filed the above numbered petition against you and others and the same stands posted to 02.09.2024 for your appearance.
Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said petition. Else, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
GOLI NARASIMHA RAO
GOLI RAMA DEVI
ADVOCATES
D.No.32-13/1-3
ANJAIAH STREET
NEAR SIVALAYAM
MOGALRAJPURAM
VIJAYAWADA-10.

**IN THE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE ; VIJAYAWADA**
I.A.No.106/2023
IN
O.S.No.36/2019
Between:
Parre Suresh Babu and another -----Petitioners/Plaintiffs
And
Velisala Pitchaiah (Died) and others ----Respondents/Defendants
To
3. Kona Parvathi, W/o.Tata Rao, Hindu, aged about 52 years, Properties, R/o.Door No.4-203/1 Kanuru Village, Penamaluru Mandal, Krishna District -520007. (Respondent No.5)
4. Katari Chenna Rao, S/o. Pitchaiah, Hindu, aged about 28 years, properties, R/o. Uppara Bazar, Narsapuram Village, Visannapeta Mandal, NTR District. (Respondent No.7)
Please take notice that the above named petitioners /plaintiffs got filed the above numbered petition against you and others and the same stands posted to02.09.2024 for your appearance.
Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said petition. Else, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
GOLI NARASIMHA RAO
GOLI RAMA DEVI
ADVOCATES
D.No.32-13/1-3
ANJAIAH STREET
NEAR SIVALAYAM
MOGALRAJPURAM
VIJAYAWADA-10.

**IN THE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE ; VIJAYAWADA**
I.A.No.470/2023
IN
O.S.No.36/2019
Between:
Parre Suresh Babu and another -----Petitioners/Plaintiffs
And
Velisala Pitchaiah (Died) and others ----Respondents/Defendants
To
7. Velisela Vimala, W/o. Poranki Sambasiva Raju, Hindu, aged about 52 years, Employee, R/o.D.No.7-143, Sivalayam Street, Kanchika charla Village & Mandal Krishna District – 521180. (Respondent No.3)
8. Madiri Armutha Varshini, W/o. Jeevana Prakash, Hindu, Aged about 27 years, 521 001. Business, R/o. R.T.C.Colony,Machilipatnam, Krishna District (Respondent No.6)
Please take notice that the above named petitioners/ plaintiffs got filed the above numbered petition against you and others and the same stands posted to 02.09.2024 for your appearance.
Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said petition. Else, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
GOLI NARASIMHA RAO
GOLI RAMA DEVI
ADVOCATES
D.No.32-13/1-3
ANJAIAH STREET
NEAR SIVALAYAM
MOGALRAJPURAM
VIJAYAWADA-10.

**IN THE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE ; VIJAYAWADA**
I.A.No.471/2023
IN
O.S.No.36/2019
Between:
Parre Suresh Babu and another -----Petitioners/Plaintiffs
And
Velisala Pitchaiah (Died) and others ----Respondents/Defendants
To
5. Velisela Vimala, W/o. Poranki Sambasiva Raju, Hindu, aged about 52 years, Employee, R/O.D.No.7-143, Sivalayam Street, Kanchika charla Village & Mandal Krishna District - 521180. (Respondent No.3)
6. Madiri Armutha Varshini, W/o. Jeevana Prakash, Hindu, Aged about 27 years, 521 001. Business, R/o. R.T.C. Colony, Machilipatnam, Krishna District (Respondent No.6)
Please take notice that the above named petitioners/ plaintiffs got filed the above numbered petition against you and others and the same stands posted to 02.09.2024 for your appearance.
Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said petition. Else, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
GOLI NARASIMHA RAO
GOLI RAMA DEVI
ADVOCATES
D.No.32-13/1-3
ANJAIAH STREET
NEAR SIVALAYAM
MOGALRAJPURAM
VIJAYAWADA-10.

**IN THE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE ; VIJAYAWADA**
I.A.No.472/2023
IN
O.S.No.36/2019
Between:
Parre Suresh Babu and another -----Petitioners/Plaintiffs
And
Velisala Pitchaiah (Died) and others ----Respondents/Defendants
To
9. Velisela Vimala, W/o. Poranki Sambasiva Raju, Hindu, aged about 52 years, Employee, R/O.D.No.7-143, Sivalayam Street, Kanchikacharla Village & Mandal Krishna District – 521180. (Respondent No.3)
10. Madiri Armutha Varshini, W/o. Jeevana Prakash, Hindu, Aged about 27 years, Business, R/o. R.T.C.Colony, Machilipatnam, Krishna District 521 001. (Respondent No.6)
Please take notice that the above named petitioners/ plaintiffs got filed the above numbered petition against you and others and the same stands posted to 02.09.2024 for your appearance.
Therefore, you are hereby directed by this notice to appear before this Court on the above said date at 10.30 a.m., in person or through your advocate to answer the said petition. Else, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
GOLI NARASIMHA RAO
GOLI RAMA DEVI
ADVOCATES
D.No.32-13/1-3
ANJAIAH STREET
NEAR SIVALAYAM
MOGALRAJPURAM
VIJAYAWADA-10.


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188